

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

పేదలకు అండగా నిలవడమే నా తొలి ప్రాధాన్యత. నేను ఎల్లప్పుడూ ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచిస్తాను. ఆస్తులు సృష్టించి సమానంగా పంపిణీ జరగాలి. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలో నిలవాలనేదే నా ప్రధాన లక్ష్యం. నా లక్ష్యానికి అటంకాలు కలిగించేందుకు అనేక మంది ప్రయత్నం చేస్తున్నారు. అక్రమ అరెస్టులు నన్ను... నా ప్రజల నుండి వేరు చేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## ఎర్రన్నకు ఘనంగా నివాళులు

పాల్గొన్న అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు

3

## జగన్ చేతిలో కీలు బొమ్మలా సీఐడీ చీఫ్ సంజయ్: వర్ల

5

## కసాయి ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని కరువు కనిపించదా?

: ధూళిపాళ్ల

6




# చంద్రబాబుపై మరో కేసు!

- ఉచితంగా ఇచ్చిన ఇసుకలో అక్రమాలు జరిగాయట
- జగన్‌రెడ్డి రివర్స్ పాలనలో కేసులు కూడా రివర్స్‌లోనే నమోదు
- లేని ఇన్నర్ రింగ్ రోడ్డు ఉందని కేసు, ఉన్న స్కిల్ సెంటర్లు లేవని కేసు, తాజాగా ఉచితంగా ఇచ్చిన ఇసుకలో అవినీతి అని కేసు
- చంద్రబాబును ప్రజల్లోకి రాకుండా చేసే కుట్ర

అమరావతి:టీడీపీ అధినేత చంద్ర బాబుపై జగన్‌రెడ్డి ప్రభుత్వం మరో అక్రమ కేసు పెట్టింది. చంద్ర బాబును ప్రజలతో మమేకం కాకుండా అడ్డు కునే కుట్రలో భాగంగానే జగన్‌రెడ్డి ఈ కేసుల పరంపరకు తెరలేపినట్లు స్పష్టమవుతోంది. జగన్ రివర్స్‌పాలన లో కేసులు కూడా రివర్స్‌లోనే నమోదు చేస్తున్నారు. లేని ఇన్నర్ రింగ్‌రోడ్డు ఉందని కేసు.. ఉన్న స్కిల్ సెంటర్లు లేవని కేసు.. తాజాగా ఉచితంగా ఇచ్చి న ఇసుకలో అవినీతి అని కేసు పెట్టారు. వేల కోట్ల రూపాయల మేర భారీ దోపిడీ జరుగుతోందంటూ టీడీపీ ఏ అంశంపై అయితే ప్రభుత్వంపై గట్టిగా పోరాడుతోందో.. ఆ అంశాల పైనే చంద్రబాబుపై కేసులు పెట్టడం జగన్‌రెడ్డి నేరస్వభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. చంద్రబాబు హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చిన విధానంలో ఆర్థికంగా అక్రమాలు జరిగా యంటూ తాజాగా సీఐడీ కేసు నమోదు చేసింది. ఇప్పటికే జగన్ ప్రభుత్వం చంద్రబాబు పై స్కిల్ డెవ లప్‌మెంట్, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్, ఫైబర్ నెట్,అమరావతి అసైన్డ్ భూముల వ్యవ హారాల్లో కేసులు నమోదు చేసింది. అదే విధంగా అంగళ్లు, పుంగనూరుల్లో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేసి,

- మిగతా 2లో..

చంద్రబాబుపై కక్షతో ఉన్మాదిలా మారిన జగన్

## సీఎం మానసిక పరిస్థితి ఆందోళనకరం: లోకేష్

- సుపరిపాలన అందించడానికి ప్రజలు సీఎంని చేశారని మరిచిపోయిన జగన్
- ఉన్మాదంతో చంద్రబాబుపై రోజుకో తప్పుడు కేసు బనాయింపు
- పిచ్చి పీక్స్‌కి చేరిన నేపథ్యంలో సీఎం కుర్చీలో ఉండడానికి జగన్ అనర్హుడు
- దిగజారిన జగన్ మానసిక స్థితిపై గవర్నర్ జోక్యం చేసుకుని కేంద్రానికి నివేదిక పంపాలి



అమరావతి: పిచ్చి జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకర స్థాయికి చేరిందని, గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని, కేంద్రానికి నివేదిక పంపాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై రోజుకో తప్పుడు కేసు పెడుతోన్న సీఎం జగన్ కి పిచ్చి బాగా ముదిరిపోయిందని జనం చర్చించుకుంటున్నారన్నారు. కక్షతో రగిలిపోతున్న జగన్ నైజం ఏంటో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థం అయ్యిందన్నారు.

- మిగతా 2లో..

## ఏఐజీ ఆసుపత్రిలో చేరిన చంద్రబాబు

ఉదయం వైద్య పరీక్షలు

వైద్యుల సూచన మేరకు ఆసుపత్రిలో చేరిక



హైదరాబాద్: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు హైదరాబాదులోని ఏఐజీ (ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ) ఆసుపత్రిలో చేరారు. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మంగళవారం విడుదలైన చంద్రబాబు బుధవారం హైదరాబాదులోని తన నివాసానికి చేరుకున్నారు. ఆయనను ఏఐజీ వైద్యుల బృందం కలిసి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసింది. ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చంద్రబాబుకు డాక్టర్లు సూచించారు. దాంతో, గురువారం ఉదయం ఆయన ఏఐజీ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. చంద్రబాబు మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు... ఆయన ఆసుపత్రిలో చేరితే బాగుంటుందని తెలిపారు. వైద్యుల సూచనతో చంద్రబాబు ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన వెంట కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరి, నారా లోకేష్, బ్రాహ్మణి ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు టీడీపీ కీలక నేతలు కూడా ఉన్నారని సమాచారం. మరోవైపు చంద్రబాబు త్వరగా అనారోగ్య సమస్యల నుంచి కోలుకోవాలని టీడీపీ కార్యకర్తలు పూజలు చేస్తున్నారు.


## ఇసుక ఉచితంగా ఇచ్చిన చంద్రబాబుపై అక్రమ కేసా?

నాలుగున్నరేళ్లలో ఇసుక బొక్కేసి రూ. 40 వేల కోట్లు దోచింది ఎవరు జగన్‌రెడ్డీ: అచ్చెన్నాయుడు



2

మద్యం, ఇసుక దందాలపై టీడీపీ పోరాడుతుంటే..

## ఆ అంశాలపైనే చంద్రబాబుపై కేసులా: సోమిరెడ్డి

6

జగన్‌లా వేల కోట్లు దోచుకోకుండా..

## ఇసుకను ఉచితంగా ఇవ్వటమే చంద్రబాబు చేసిన నేరమా: పట్టాభి

7

చంద్రబాబు తప్పు చేయలేదని నమ్మారు కాబట్టే..

## ప్రజాభిమానం కట్టలు తెంచుకుంది: పయ్యావుల

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై అసత్యాలు, అర్ధసత్యాలతో విషప్రచారం
- 52 రోజుల తరువాత కూడా 50 పైసల అవినీతి నిరూపించలేకపోయారు



4

చైతన్యరథం

# చంద్రబాబుపై మరో కేసు!

(మొదటి పేజీ తరువాయి)

అయనపైనే హత్యాయత్నం కేసు పెట్టింది. మొన్నటికి మొన్న స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆరోగ్యకారణాల రీత్యా మధ్యంతర బెయిల్ మంజూరై చంద్రబాబు జైలు నుండి విడుదలవుతున్న రోజే అయనపై గతంలో మద్యం కంపెనీలకు అనుమతుల జారీలో అక్రమాలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. తాజాగా గతంలో టీడీపీ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుకలో అక్రమాలు జరిగాయంటూ ఏపీఎండీసీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు గురువారం సీఐడీ కేసు నమోదు చేసింది. అప్పటి మంత్రి పీతల సుజాత ఏ 1గా, చంద్రబాబును ఏ 2గా పేర్కొంది. దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను ఏ 3గా, అప్పటి ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును ఏ 4గా పేర్కొంది. కేసులు, చట్టాలు అంటే రాష్ట్రపాలకుల చేతుల్లో అట వస్తువుల్లా మారిపోయాయి. ఎలాంటి ప్రాథమిక అధా రాల్లేకుండా.. కేసులు పెట్టేయడం.. అనుకున్న వారిని అరెస్టుచేయడం పరిపాటిగా మరిపోయింది. స్కిల్ కేసు పేరుతో హడావుడి చేసి.. పది పైసల అవినీతిని నిరూ పించలేకపోయారు. తాము లక్ష్యంగా చేసుకున్న వారి పేర్లు పెట్టేసి.. ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలి గించారని, దారి మళ్లించేశారని.. ఎఫ్ఐఆర్‌లు నింపేస్తున్నారు. తాజాగా ఇసుక విషయంలోనూ అలాగే కేసు పెట్టారు. మూడు రోజుల కిందట మద్యం కేసుకూడా అలాగే పెట్టారు. ఇవన్నీ న్యాయస్థానాల్లో నిలుస్తాయా లేదా అన్నసంగతి తర్వాత. నిలువవు అని తెలుసు కూడా. అరెస్టులు చేయటం, వీళ్లైనంత కాలం రిమాండ్ లో ఉంచటంతోనే సరిపెడుతున్నారు. తరువాత ఏ కేసులోనూ కనీసం ఛార్జిషీటు కూడా దాఖలు చేసే పరిస్థితి ఉండటం లేదు. గతంలో అచ్చెన్నాయుడి విషయంలో నైనా, కొల్లు రవీంద్ర కేసు విషయంలోనైనా, తాజాగా స్కిల్ కేసులో చంద్రబాబు విషయంలోనైనా ప్రభుత్వాని ది, సీఐడీది అదే ఫార్ములా.

జగన్ పాలనలో నాలుగున్నరేళ్లు గడిచాక, మరో అరు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ప్రతిపక్ష నేత చంద్రబాబుపై ఇలా వరుసగా ఒకదాని తరువాత మరో కేసు పెట్టడం జగన్‌లోని కరడుగట్టిన నేర స్వభావానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. చట్టాలంటే లెక్కలేదు. న్యాయస్థానాలంటే వెరపు లేదు. వెల్లువెత్తుతున్న ప్రజా వ్యతిరేకతతో వణికిపోతున్న జగన్‌రెడ్డి.. చంద్రబాబు ప్రజల్లో తిరగకుండా అడ్డుకునేందుకు ఈ కేసులు పరంపరకు తెరతీశాడనేది స్పష్టమవుతోంది. న్యాయస్థానాల్లో నిలబడని కేసుల్లో, సాగదీత విధానాల్లో చంద్రబాబును వీలైనంత కాలం జుడిషయల్ రిమాండ్‌లో ఉంచేలా చూడాలన్నదే జగన్ ఎత్తుగడగా తెలుస్తోంది.

కేసులైతే నిమిషాల వ్యవధిలో పెట్టేస్తారు. కోర్టుల్లో కౌంటర్లుదాఖలు చేయాల్సి వస్తే మాత్రం వారాలకు వారాల సమయం అడుగుతారు. మద్యం అనుమతుల్లో అక్రమాలంటూ నమోదు చేసిన కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తే.. వాదనలు వినిపించడానికి తమకు రెండువారాల సమయం కావాలని సీఐడీ తరపు న్యాయవాదులు కోరారు. కేసుపెట్టినప్పుడు,అందులో చంద్రబాబుప్రమేయం ఉందని నిర్ధారించినప్పుడు అప్పటికప్పుడు కోర్టులో వాదనలు వినిపించడానికి వచ్చిన అడ్డేమిటో తెలియదు. తప్పుడుకేసులు పెట్టిమీడియా ముందు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడే ఏఏజీ, సీఐడీ చీఫ్‌లు కోర్టుకు మాత్రం అధారాలు ఇవ్వరు. కానీ వారాల తరబడి వాయిదాలు కోరుతూ ఉంటారు. ఇప్పటి వరకూ..స్కిల్ కేసులో డబ్బులు చంద్రబాబుకు వచ్చాయని నిరూపించలేదు. టీడీపీకి వచ్చిన విరాళాలు అవినీతి సొమ్ము కావచ్చొంటూసన్నాయి నొక్కులు నొక్కుతూ, ఆ వివరాలు కావాలంటూ బ్యాంకుల్ని అడుగుతున్నారు.ఎలాంటి అధారాలు లేవని తమ చర్యల ద్వారా సీఐడీ అధికారులే నిరూపిస్తున్నారు. న్యాయ వ్యవస్థలోని లోపాలను అడ్డం పెట్టుకుని వ్యవస్థలతో అడుకుంటూ రాజకీయ ప్రత్యర్థుల్ని వేధిస్తున్నారు. అయితే ఈ అటలు ఎల్లకాలం సాగబోవని నేర ప్రవృత్తి గల పాలకులు తెలుసుకుంటే మంచిది.

## చంద్రబాబుపై కక్షతో ఉన్మాదిలా మారిన జగన్

## సీఎం మానసిక పరిస్థితి ఆందోళనకరం: లోకేష్



(మొదటి పేజీ తరువాయి)

సీఎం స్థానంలో ఉండి ఉన్మాదిలా మారి, సీఐడీని వైసీపీ అనుబంధ విభాగంగా మార్చుకుని..ప్రతిపక్ష నేతమీద కేసుల మీద కేసుల పెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ప్రతిపక్షాన్ని వేధించేందుకు వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, ఈ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. చంద్రబాబుపై అధారాల్లేని తప్పుడు కేసులు వరసగా బనాయించడం చూసిన జనం, సీఎం జగన్ కు పిచ్చి బాగా ముదిరిపోయిందని అనుకుంటున్నారని పేర్కొన్నారు. జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వెంటనే వైద్యపరీక్షలు జరపాలని కోరారు. ఈ విషయంలో గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోకపోతే, ఈ పిచ్చి సీఎం తీసుకునే దారుణమైన నిర్ణయాలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, తన పిచ్చితో రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకుంటోన్న జగన్ దారుణ పరిస్థితిపై కేంద్రానికి అర్జంటుగా గవర్నర్ నివేదికలు పంపాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్ డెవలప్మెంట్లో రూపాయి అవినీతి జరగకపోయినా కేసు బనాయించారని, ఈ రోజుకీ ఒక్క అధారమూ లేదని, వేయని రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చారని మరో కేసు, ఉచితంగా ఇసుక ఇస్తే అందులో స్కాం అంటూ ఇప్పుడు ఇంకో కేసు, దేశంలోనే పేరుప్రఖ్యాతులు సంపాదించిన ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై మరో కేసు, తాను జే బ్రాండ్స్ మద్యం అమ్ముతూ చంద్రబాబుపై లిక్కర్ స్కాం కేసు పెట్టిన జగన్ మానసిక పరిస్థితి చూస్తుంటే జాలేయడంతోపాటు ఆందోళన కలుగుతోందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కక్షలు, రాజకీయ వేధింపులు, అస్థిరత్వం, విధ్వంసం వైపు తీసుకెళ్లిన పిచ్చి జగన్‌ను అర్జంటుగా పిచ్చాస్పత్రిలో చేర్పించాలన్నారు. ప్రతిపక్ష నేతపై రోజుకో తప్పుడు కేసు పెట్టడమే తన లక్ష్యం అన్నట్లు సీఎం జగన్ వ్యవహరించడం దుర్మార్గమైన పాలనకి నిదర్శనమన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తాను రాష్ట్రానికి ఏం చేశానో చెప్పుకోలేక..ఇలా దొంగ కేసులతో ప్రజలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్న జగన్ పిచ్చి పీక్స్ కి చేరిందని దుయ్యబట్టారు. దేశంలోనే అతి ఎక్కువ కేసులు, లెక్కలేనన్ని ఆస్తులతో కరప్ట్ పొలిటీషియన్‌గా ముద్రపడిన జగన్.... ఆ బురదను చంద్రబాబుకూ అంటించాలని చూస్తుండడం దారుణమన్నారు.

చంద్రబాబుపైనా, టీడీపీ నేతలపైనా పెట్టిన ఏ ఒక్క కేసూ న్యాయ స్థానాలలో నిలబడవని, బాబుపై జగన్ గ్యాంగ్ చేస్తున్న తప్పుడు అరోపణలలో ఏ ఒక్కటీ ప్రజలు నమ్మడంలేదని లోకేష్ పేర్కొన్నారు. ఇదంతా చూసి జగన్ మరింత పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడని, ఈ స్థాయిలో పిచ్చి వున్నవారు సీఎం పదవిలో కొనసాగడానికి అనర్హులని, గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని లోకేష్ కోరారు.

## ఇసుక ఉచితంగా ఇచ్చిన చంద్రబాబుపై అక్రమ కేసా?

### నాలుగున్నరేళ్లలో ఇసుక బొక్కేసి

### రూ. 40 వేల కోట్లు దోచింది ఎవరు జగన్ రెడ్డీ: అచ్చెన్నాయుడు

అమరావతి: జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల నుంచి ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ల్లో చేసిన దోపిడి ఒక్కోటీ బయటపడుతుండటంతో తన దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు నాయుడిపై రోజుకోక అక్రమ కేసు బనాయిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. టీడీపీ హయాంలో పారదర్శకంగా ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి ఇసుక మాఫియా ద్వారా నాలుగున్నరేళ్లలో రూ. 40 వేల కోట్లు దోచేసిన ఇసుకాసురుడు జగన్ రెడ్డి సిగ్గులేకుండా టీడీపీ హయాంలో ఇసుకలో అక్రమాలంటూ చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గమని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఉచిత ఇసుక రద్దు చేసి దోపిడికీ తెరతీశారు. అధికారికంగా 110 రీచ్ ల్లో ఇసుక తవ్వకాలు అని చెబుతూ అనధికారికంగా 500కు పైగా రీచ్ లలో ఇసుక దోపిడీ జరుగుతున్న విషయం వాస్తవం కాదా? రాష్ట్రంలో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులిచ్చింటే మీ ఇసుక దోపిడికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి జగన్ రెడ్డి? ఉచితంగా ఇసుక ఇచ్చిన చంద్రబాబు నాయుడుపై కేసు పెట్టారు. మరి పేదల కడుపు కొట్టి.. టన్నుకు రూ. 1000 చొప్పున రూ.40 వేల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జే గ్యాంగ్ లపై ఏం కేసులు పెట్టాలి? వారిని ఏం చేయాలి? ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, 40 లక్షల మంది కార్మికుల్ని రోడ్డున పడేసి 160 మంది భవన నిర్మాణ కార్మికుల్ని బలిగొన్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఇప్పటికే 3 సార్లు ఇసుక పాలసీ మార్చారు.

ఇప్పుడు జగన్ తన తమ్ముడు అనిల్ రెడ్డికి ఇసుక కాంట్రాక్టు కట్టబెట్టేందుకు కొత్త నాటకానికి తెరలేపారు. ఇసుక టెండర్లు అనిల్ రెట్టికి కట్టబెట్టడం కోసం ఏకంగా టెండర్ డాక్యుమెంట్ ధరను రూ. 29.5 లక్షలుగా నిర్ధారించడమే కాకుండా టెండర్ నియమ నిబంధనలన్నీ మార్చేశారు. మిగిలి ఉన్న ఆరునెలల్లో రాష్ట్రంలో ఉన్న ఇసుకంతా దోచేయాలన్నదే జగన్ రెడ్డి ప్లాన్, అందుకే ఈ కుట్ర. ప్రకృతి ప్రసాదించిన సహజవనరుల్లో జే గ్యాంగ్ దేనిని వదలటం లేదు. ఇసుకతో పాటు బైరైటీస్, బాక్సైట్, లేటరైట్, రాక్సీ గ్రానైట్, సిలికా అన్ని దోచేస్తున్నారు.

మీరు దోపిడీ చేస్తూ చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెడతారా? చంద్రబాబు నాయుడు అవినీతి చేస్తే నాలుగున్నరేళ్ల నుంచి మీరేం పీకారు? వచ్చే ఎన్నికల్లో నిజాయితీగా గెలిచే సత్తా లేకనే వైసీపీ అక్రమ కేసులు బనాయించి చంద్రబాబుని జైల్లో నిర్బందించాలని కుటిల ప్రణాళికలు రూపొందించింది. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా బలం ఉన్నంతవరకు చంద్రబాబును ఏ చేయలేరు? రాజమండ్రి నుండి విజయవాడ వరకు వచ్చిన జన సునామీ చూశారు కదా.. ఆ సునామీలో వైసీపీ కొట్టుకుపోవటం ఖాయమని గురువారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# చంద్రబాబు విడుదలపై జయరాం కోమటి హర్షం!

## అమెరికాలోని బే ఏరియాలో సంబరాలు

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్‌పై విడుదల కావడంపై అమెరికాలోని ఎన్నారై టీడీపీ నేత జయరాం కోమటి హర్షం వ్యక్తం చేశారు. సత్యమేవ జయతే స్ఫూర్తితో, తలవంచని తత్వంతో ప్రజాశేయస్సే పరమావధిగా అనుక్షణం తపించే చంద్రబాబు ప్రజా క్షేత్రంలో తిరిగి అడుగుపెట్టబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే ఆయనకు ఆశీర్వాదాలని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అమెరికాలోని టీడీపీ ఎన్నారైలు, టీడీపీ అభిమానులు పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారని, వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గత రెండు నెలలుగా అనునిత్యం చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ పార్టీకి అండగా ఉన్నందుకు కృతజతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని, అంతిమ విజయం సాధించే వరకు ఉత్తుంగ తరంగంలా కదం తొక్కుతూ పోరాడదామని జయరాం కోమటి పిలుపునిచ్చారు. కాగా, చంద్రబాబు బెయిల్ పై విడుదలైన సందర్భంగా బే ఏరియాలో జయరాం కోమటి ఆధ్వర్యంలో సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం అభిమానులు వెంకట్ కోగంటి, సుబ్బా యంత్ర, శ్రీకాంత్ దొడ్డపనేని, భక్త బల్ల, వెంకట్ అడుసుమల్లి, లియోన్ బోయపాటి, వెంకట్ కోడూరి, డాక్టర్ రమేష్ కొండ, సందీప్, రవి కిరణ్, భరత్ ముప్పిరాళ్ళ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

## జగన్ ప్రభుత్వ అవినీతిపై సీబీఐ విచారణ జరిపించండి

- హైకోర్టులో ఎంపీ రఘురామ పిల్



అమరావతి: వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ ఏపీ హైకోర్టులో ఎంపీ రఘురామకృష్ణరాజు ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ప్రజాధనానికి నష్టం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని ఆ పిల్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే సీఎం జగన్‌పై ఉన్న కేసుల విషయం తేల్చాలని సుప్రీం కోర్టును ఆశ్రయించిన రఘురామ... తాజాగా, వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అవినీతి నిగ్గు తేల్చాలని ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరారు. సీఎం జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తన ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో ఆరోపించారు.ఈ మేరకు ఏశాఖలో ఎలా అవినీతి జరిగిందన్న విషయాన్ని రఘురామ వివరంగా తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ప్రజాధనానికి నష్టం కలిగించేలా ఏపీ ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని వివరించారు. సాక్షి పత్రిక, సాక్షి ఛానల్‌కు లబ్ధి కలిగేలా ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. సీఎస్ సహా పలువురు ఐఏఎస్ అధికా రుల నిర్లక్ష్య వైఖరిని కూడా రఘురామ తన పిటిషన్‌లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

# ఎర్రన్నకు ఘనంగా నివాళులు

## పాల్గొన్న అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు





శ్రీకాకుళం: దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు 11 వ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని ఆయన ఘాట్ వద్ద రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యుడు అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆయన విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న బ్లడ్ క్యాంపులో స్వచ్ఛందంగా పాల్గొన్న తెదేపా కార్యకర్తలను అభినందించి సర్టిఫికెట్లు అందించారు. ఈ వర్ధంతి సందర్భంగా ఎర్రన్న జవాన్‌మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన 20మంది ఆర్మీ జవాన్ల కుటుంబాలుకు రూ. 10 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఎర్రన్నాయుడి కుటుంబ సభ్యులు, శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జులు, మాజీ సైనిక ఉద్యోగ సంఘనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ఎర్రన్నాయుడి రాజకీయ జీవితం

# నేటి తరానికి ఆదర్శం కావాలి: పయ్యావుల కేశవ్

అమరావతి: దివంగత ఎర్రన్నాయుడి జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని టీడీపీ సీనియర్ నాయకుడు, శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఎర్రన్నాయుడి వర్ధంతి కార్యక్రమం గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశవ్ మాట్లాడుతూ చీఫ్ విప్ గా సేవలందించిన ఎర్రన్నాయుడు ...తర్వాత 1996లో లోక్ సభ సభ్యుడిగా పోటీ చేసి గెలుపొంది..దేశ రాజకీయాల్లో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోయారన్నారు. తనదైన ముద్రవేసుకొని



ఢిల్లీలో తెలుగుదేశం పార్టీకే కేరాఫ్‌గా మారారు. అలానే జనసామాన్యంతో మమేకమై నిత్యం రాజకీయాలు చేసిన వ్యక్తిగా కూడా ఎర్రన్నాయుడు పేరు పొందారు. ప్రజలతో ఉంటూ.. ప్రజల కోసం సాగించిన ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి నిజంగా ఆదర్శం కావాలి. ప్రజలతో మమేకమవుతూ.. వారిలో కలిసిపోయి సరికొత్త రాజకీయాలతో ఉత్తరాంధ్ర ప్రాంతానికే రోల్ మోడల్ గా నిలిచారు. డబ్బులేని కుటుంబం నుంచి వచ్చిన ఎర్రన్నాయుడు... దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే స్థాయికి ఎదగడానికి తనకు తెలుగుదేశం పార్టీ ఎలాంటి చేయూతనిచ్చిందో, ఎలా దోహదపడిందో ఆయన పలు సందర్భాల్లో ప్రజలకు తెలియచేశారు. ప్రజలమనిషిగా పేరొందిన నాయకుడు నిజంగా ప్రజల మధ్య లేకపోవడం చాలా చాలా బాధాకరం అని కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నేతలు పరుచూరి అశోక్ బాబు, నీలాయపాలెం విజయ్ కుమార్, గురజాల మాల్యాద్రి, ఎం.ఎస్.రాజు, ధారు నాయక్ , చప్పిడి రాజశేఖర్, హసన్ భాష, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక క్రమశిక్షణ

ఆర్థిక రంగానికి గుదిబండలుగా మారిన 100కు పైగా ఉన్న కార్పోరేషన్లను కుదించి ప్రజాధనాన్ని ఆదా చేసిన అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్



మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

నదుల అనుసంధానం

పట్టిసీమతో గోదావరి-కృష్ణా నదులను అనుసంధానంతో పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసి, కృష్ణాడెల్టా ఆయకట్టును స్థిరీకరించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి?

232 99% హామీల అమలు అంటే ఇదేనా?




నేడు

ప్రభుత్వ కాంట్రాక్టులు 50% యువతకు ఇస్తామని చెప్పి అన్ని పనులు, పదవులు ఒక వర్గానికే కట్టబెట్టారు.

ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్న జగన్‌రెడ్డి

చైతన్యరథం

## చంద్రబాబు తప్పు చేయలేదని నమ్మారు కాబట్టే..

# ప్రజాభిమానం కట్టలు తెంచుకుంది: పయ్యావుల

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై అసత్యాలు, అర్ధసత్యాలతో విషప్రచారం
- 52 రోజుల తరువాత కూడా 50 పైసల అవినీతి నిరూపించలేకపోయారు
- రూపాయి కూడా అవినీతి జరగలేదని మేం ముందునుంచీ చెబుతున్నదే నిజం
- తప్పు చేసిన అధికారుల్ని వదిలేసి... చంద్రబాబే అంతా చేశారనడం జగన్ కుట్ర రాజకీయాల్లో భాగమే
- స్కిల్ డెవలప్ మెంట్ కేసు లోతుల్లోకి వెళ్లి న్యాయస్థానాలు విచారించిన నాడు, ఈ ప్రభుత్వం సృష్టించిన ఛార్జ్‌షీట్లు, ఎఫ్ఐఆర్‌లు విసిరి వీళ్ల ముఖానే కొడతాయి

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు తప్పు చేయలేదనే నమ్మారు కాబట్టే ఆయనను చూసేందుకు ప్రజాభిమానం కట్టలు తెంచుకుందని టీడీపీ సీనియర్ నాయకుడు, శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. రాజమహేంద్ర వరం నుంచి విజయవాడకు రావడానికి 14 గంటల సమయం ఎందుకు పట్టిందో, ఎందుకంత జన సునామీ పోటెత్తిందో, ప్రజాదరణతో చంద్రబాబు వాహనశ్రేణి కదలలేక, కదలలేక ఎందుకు ముందుకు కదలాల్సి వచ్చిందో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఇంటిలిజెన్స్ వర్గాలు చెప్పలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకతతో ఈ పాటికే పాలకుల్లో అడుగంటిన అరకొర విశ్వాసం కూడా చంద్రబాబుపై వెల్లువెత్తిన ప్రజాభిమానాన్ని చూశాక పూర్తిగా సన్నగిల్లే ఉంటుందని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రి నడిరోడ్లపై లక్షలాదిమంది జనం ఎందుకు నిలబడ్డారో.. పదేళ్ల నుంచి 70 ఏళ్ల వారి వరకు ఎవరి రాకకోసం పడిగాపులు కాశారో తెలిసి.. ఏమీ తెలియదన్నట్లు.. చూడలేదన్నట్లు మాట్లాడుతున్నారంటే కచ్చితంగా సజ్జలను ప్రజలు గుడ్డివాడిగా, మతిలేనివాడిగా భావిస్తారన్నారు. ప్రభుత్వ నిఘావర్గాలు వాస్తవాల్ని కొంత తగ్గించి చెప్పినా, సగం దాచి సగమే సజ్జల కు చెప్పినా పావువంతు సమాచారం చాలు ప్రభుత్వ పాలకుల గుండెలు జారిపోవడానికి. ప్రజాభిమానం కట్టలు తెచ్చుకుంటే ఎలా ఉంటుందో ఇన్నేళ్ల నా రాజకీయ జీవితంలో మొన్ననే ప్రత్యక్షంగా చూశాను. ఎక్కడైనా మా నాయకుడి వాహనం గానీ.. మా వాహనాలు గానీ నిమిషం ఆపినట్టు మీ పోలీసులు మీకు చెప్పారా సజ్జలా? మీటింగులు పెట్టామంటున్నారు...కనీసం చంద్రబాబు కారు దిగారా? అవేమీ లేవు... ఎక్కడా బండి ఆగకుండా.. అర్ధరాత్రి జాతీయ రహదారిపై వాహనాలు కనీసం 20 కిలోమీటర్ల వేగంతో కూడా ముందుకు కదల్లేని పరిస్థితి రావడానికి కారణం ఏమిటో సజ్జలకు ఇంకా అర్థం కాలేదా? అర్థమైనా.. నిజం తెలిసినా తెలియనట్టు నటిస్తున్నారా?

ఉప్పొంగిన ప్రజాభిమానానికి కారణం.. చంద్రబాబు తప్పు చేయలేదని ప్రజలకు ఆయనపై నమ్మకం ఉండబట్టే. ఈ ప్రభుత్వం కావాలని అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి ఆయన్ని జైలుకు పంపిందని జనం నమ్మారు కాబట్టే. తెలుగురాష్ట్రాల్లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 70కి పైగా దేశాల్లో చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు, ధర్నాలు కొనసాగితే.. అవన్నీ ఆర్గనైజ్డ్ ప్రోగ్రామ్స్ అని సజ్జల అవహేళన చేశారు. మరి 14 గంటలపాటు సాగిన సంఘీభావయాత్ర ఎవరు ఆర్గనైజ్ చేశారో సజ్జల చెప్పాలి. రోడ్లపైనే పడుకొని..చంద్రబాబు వాహనశ్రేణి వస్తుందని తెలియగానే రోడ్లపైకి పరిగెత్తుకు వచ్చిన జనాన్ని ఏమనాలి? చంద్రబాబు వల్ల తమకు ఈ మంచి జరిగింది .. తమ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. తమ కూతుళ్లకు పెళ్లిళ్లు అయ్యాయి.... తమ కుటుంబానికి మేలు జరిగిందనే నమ్మకమే ప్రజల్ని రోడ్లపైకి తీసుకొచ్చింది. రైతులు..మహిళలు.. యువత.. వృద్ధులు ఇలా అన్నివర్గాల వారి గుండెల్లోని అభిమానం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంటే మీరు.. మీ ప్రభుత్వ పరిస్థితి ఏమిటో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుందని పయ్యావుల అన్నారు.



14 గంటల పాటు నిర్విరామంగా ఉప్పొంగిన ప్రజాభిమానాన్ని ఎవరు ఆర్గనైజ్ చేశారో సజ్జలే చెప్పాలి బెయిల్ కు సంబంధించి సజ్జల మాట్లాడుతూ.. చంద్రబాబు బెయిల్ పై బయట ఉన్నారు.. కేసు మెరిట్స్ కు సంబంధించి ఏమైనా చర్చ జరిగిందా అంటున్నారు. నిజంగా ఆయన అన్నట్టు మెరిట్స్ పై న్యాయస్థానాలు దృష్టిసారిస్తే, ప్రజల ముందు మీరు.. మీ నాయకుడు నగ్నంగా నిలబడాల్సిన దుస్థితి వస్తుందని సజ్జల తెలుసుకోవాలి. అసత్యాలు. .. అర్థసత్యాలతో చంద్రబాబుని ఏ విధంగా 52 రోజులపాటు జైల్లో ఉంచారనే దానిపై న్యాయస్థానాలు మెరిట్స్ లోకి వెళ్తే.. మీరు.. మీ న్యాయవాదులు ఇచ్చిన పేపర్లను విసిరి మీ ముఖానే కొడతాయని తెలుసుకోండి. 52 రోజులు మా నాయకుడిని జైల్లో పెట్టి, 50 పైసల అవినీతి అయినా నిరూపించారా? చివరకు సిగ్గులేకుండా పార్టీ సభ్యత్వం పొందడానికి కార్యకర్తలు చెల్లించిన కష్టార్జితాన్ని అవినీతి సొమ్ము అంటున్నారు. మా కార్యకర్తలు కష్టపడిన సొమ్ముని పార్టీకి విరాళంగా..సభ్యత్వాల రూపంలో రాష్ట్రంలో ని పలు బ్యాంకుల ద్వారా పార్టీకి అందించారు. ఆ సొమ్ముని తప్పుడు సొమ్ముగా చిత్రీకరించడానికి దిగజారారంటేనే అర్థమవుతోంది.. చివరకు మీరు ఎంతగా బరితెగించారో అని. ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేస్తున్నా... స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ద్వారా, మా నాయకుడికి.. మా పార్టీకి ఒక్కరూపాయి వచ్చినట్టు నిరూపించగలదా అని? తలకిందులుగా తపస్సు చేసినా మీ వల్లకాదని గుర్తుంచుకోండి. చంద్రబాబుని మీ రాజకీయ కుట్రలకు బలిచేయడానికి మీరు సృష్టించిన ఎఫ్ఐఆర్ లు.. ఛార్జ్ షీట్లను న్యాయస్థానాలు మీ ముఖంపైనే విసిరేసి మీకు చీవాట్లు పెట్టే రోజు దగ్గర్లోనే ఉంది.

సీఐడీ చీఫ్, అడిషనల్ ఏజీ, ప్రభుత్వ సలహాదారు సజ్జల, మంత్రులు పదేపదే తమ నోటికి వచ్చిన అబద్ధాలతో దుష్ప్రచారం చేస్తున్నారు తప్ప.. వాస్తవాలు ప్రజల ముందు ఉంచడంలేదు . స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఒప్పందంలో ఎక్కడా 90:10 శాతం అనే విషయం పొందు పరచలేదు అంటున్నారు. డబ్బు విడుదలకు ముందే.. చాలా స్పష్టంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 10శాతం సొమ్ము మాత్రమే చెల్లిస్తుందని చాలా స్పష్టంగా చెప్పింది. ఆ ఒప్పందంలో 90 : 10 శాతానికి ఒప్పుకుంటున్నట్టు వికాశ్ కన్వేల్కర్, గంటా సుబ్బారావు, సుమన్ బోస్ సంతకాలు పెట్టారు.

### అంతా అసత్య ప్రచారమే..

కేంద్రంలోని షిప్పింగ్ మంత్రిత్వ విభాగం కూడా సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 2017, సెప్టెంబర్ 17 న ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందంలో కూడా 90 : 10 నిష్పత్తి, నిధులకు సంబంధించి గ్రాంట్ ఇన్ కైండ్ ప్రతిపాదనలు ఉన్నాయి. అసలు 90 : 10 అనేదే ఎక్కడా లేదని వాదిస్తున్న వైసీపీ ప్రభుత్వం, మంత్రులు.. కేంద్ర ప్రభుత్వం సీమెన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందంపై ఏం సమాధానం చెబుతారు? మిగిలిన కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా దీని ద్వారా లబ్ధిపొందాలని, 90 : 10 నిష్పత్తిలో నిధులు వినియోగించుకోవాలని కేంద్రప్రభుత్వ కార్యదర్శి గతంలో లేఖ రాశారు. దీనిపై జగన్ సర్కార్ ఏం సమాధానం చెబుతుంది? కేంద్ర ప్రభుత్వంపై కూడా కేసు నమోదు చేయాలంటుందా?

కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలోని సమాచారం మొత్తం టైప్ చేశాక... కింద పెన్నుతో ఎప్పుడో తర్వాత సంతకం పెట్టారు. అది చాలా నార్మల్ గా జరిగే ప్రక్రియే. దాన్ని కూడా తప్పు పడతారా? అలా జరగగడం తప్పయితే... వైసీపీ ప్రభుత్వం లో అలాంటి డాక్యుమెంట్లు.. సంతకాలు కొన్ని వందల్లో ఉంటాయి. వాటిని ఎలా సమర్థించుకుంటారు? ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా జగన్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు.. పెట్టిన సంతకాలు కొన్ని వందల్లో ఉంటాయి. వాటిపై ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని పయ్యావుల ప్రశ్నించారు.

### గ్రాంట్ ఇన్ ఎయిడ్..గ్రాంట్ ఇన్ కైండ్ పదాలే తేడా.. భావం ఒక్కటే

సీమెన్స్ సంస్థకు ఏపీ ప్రభుత్వ ఒప్పందంతో సంబంధం లేదని ప్రభుత్వం, సీఐడీ చెబుతున్నాయి. జర్మనీలోని సీమెన్స్ హెడ్ క్వార్టర్ ను జగన్ ప్రభుత్వం సంప్రదించిందా? లేఖ రాయడం..మెయిల్ ద్వారా సంప్రదించడం చేసిందా? దానిపై జర్మనీ నుంచి ఈ ప్రభుత్వానికిగానీ.. సీఐడీకిగానీ సమాధానం వచ్చిందా? ఇవేమీ చేయకుండా పదేపదే ప్రభుత్వం సాక్షిపత్రిలో ప్రచురిస్తున్న లెటర్ ఎవరిది అంటే.. ఏపీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలో సంతకం పెట్టిన ఎస్ఐఎస్‌డబ్ల్యు (సీమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్ వేర్ లిమిటెడ్) వారిది. వారు ఏపీ ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంతో తమకు సంబంధం లేదని జగన్ ప్రభుత్వానికినికి చెప్పారా? జగన్ ప్రభుత్వం సీమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్ వేర్ వారికి రాసిన లేఖలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్ధతిలో అమలుచేసే పథకం మీ వద్ద ఉందా... అని ప్రశ్నించారు. దానికి సీమెన్స్ సంస్థ వారు.. గ్రాంట్ ఇన్ ఎయిడ్ అనే పద్ధతి అయితే మావద్ద లేదు గానీ.. విద్యాసంస్థలకు తాము డిస్కౌంట్ అందించే పథకం ఉంది.. దాన్ని గ్రాంట్ ఇన్ కైండ్ గా వ్యవహరిస్తామని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో కూడా గ్రాంట్ ఇన్ కైండ్ అనే పేర్కొంది. అదే పదాన్ని సీమెన్ ఇండియా సంస్థ ఇన్ కైండ్ గ్రాంట్ అంటే..ఏపీ ప్రభుత్వం దాన్ని గ్రాంట్ ఇన్ ఎయిడ్ అంది. అంతే తేడా? అమెరికా వాళ్లు గతంలో భారత్ కు గోధుమలు.. పాలపొడి వంటి కొన్ని ఆహారపదార్థాలు పంపించి.. వాటిని గ్రాంట్ ఇన్ ఎయిడ్ అన్నారు. డాలర్లు పంపించామని చెప్పలేదు.. అలాంటప్పుడు ఆ వచ్చినవన్నీ డబ్బుగా ఎలా పరిగణి స్తారు? వాడుక భాషలో ఒకలా.. ఒప్పంద పత్రాలపై మరోలా ఉన్నా.. భావం ఒక్కటే. అదే విషయం సీమెన్స్ సంస్థ కూడా చెప్పింది. కానీ ఈ ప్రభుత్వం, ముఖ్య మంత్రి, అతని జేబు సంస్థ సీఐడీ మాత్రం అడ్డగోలుగా వాదిస్తూనే ఉన్నాయి.

గతంలోనే స్కిల్ డెవలప్‌మెంట్ కేసుని ఈడీ దర్యాప్తు చేసి, ఎస్ఐఎస్‌డబ్ల్యు పేరుతో ఎవరైతే తమకు లేఖ రాశారని ఈ ప్రభుత్వం చెబుతోందో...అతను రాసిన దానిలోనే ఎస్ఐఎస్‌డబ్ల్యు రూ.1289,45, 31,753లు విలువైన పరికరాలు..సాఫ్ట్‌వేర్‌ను పలానా ఇన్‌వాయిస్ ద్వారా రూ.35 కోట్లకు అందించామని చాలా స్పష్టంగా పేర్కొన్నాడని తెలిపింది. చాలా స్పష్టంగా తమ లేఖలో సీమెన్స్ సంస్థే రూ.1289కోట్ల విలువైన సాఫ్ట్ వేర్‌ను ఏపీ ప్రభుత్వానికి రూ.35కోట్లకే అందించామని. మొత్తం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో సీమెన్స్ ఒప్పందమనేది కేవలం ఒక కాంపోనెంట్ మాత్రమేనని తెలిపిందని పయ్యావుల వివరించారు.

### చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలు తప్పెలా అవుతాయి?

తెలుగుదేశం పార్టీ 2014లో తన మేనిఫెస్టోలో ప్రకటించిన ఉద్యోగమిత్ర అనే పథకానికి సంబంధించి, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రప్రభుత్వం అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ విధానంలోనే తమ ప్రభుత్వానికి కూడా ఒక విధానం అమలు చేయాలని కోరారు. ప్రాజెక్ట్ ను త్వరితగతిన ఏర్పాటు చేయడానికి నాటి ముఖ్యమంత్రి వెంటనే జరిగేలా చూడండి అంటే.. దాన్ని తప్పు పడతారా? ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్న 8 నెలలకు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రాష్ట్రంలో ఏర్పాటైతే.. 18 నెలలకు ప్రభుత్వం వద్ద నుంచి డబ్బులు విడుదలయ్యాయి. అయినా నాటి ప్రభుత్వం హడావిడిగా చేసిందని.. వాళ్లపై గన్నుపెట్టింది..వీళ్లపై కత్తి పెట్టిందని. అధికారులను ఒత్తిడి చేసి నిధులు విడుదల చేయించిందని ఎలా ప్రచారం చేస్తారని పయ్యావుల విమర్శించారు.

### కేబినెట్ అనుమతి పొందకపోతే దానికి ముఖ్యమంత్రి బాధ్యుడు అవుతారా, అధికారులా?

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కేబినెట్ అనుమతి పొందలేదు అంటున్నారు...దానిలో తప్పెవరిది. నాటి ప్రభుత్వంలో పనిచేసిన అధికారి నీలంసహాని ద్వారా వెళ్లిన నోట్ ఫైల్లో ఏముంది? ఇప్పటికే స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు అలస్యమైంది.. ముందు జీవో ఇవ్వండి.. తర్వాత ప్రపోజల్ పెట్టండి అని ఉంది. అదే ఫైల్ తర్వాత అధికారులు ప్రేమచంద్రారెడ్డికి.. అజయ్ కల్లంరెడ్డికి కూడా వెళ్లింది. వారు ఆ ఫైల్ ను కేబినెట్ అనమతి కోసం పంపకపోతే.. దానికి నాటి ముఖ్యమంత్రి బాధ్యుడు అవుతాడా? అదే నిజమైతే నోట్ ఫైల్ పై తమ అభిప్రాయాలు రాసిన ముగ్గురు ఐ.ఏ.ఎస్ అధికారులపై జగన్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదు....విచారించలేదని పయ్యావుల ప్రశ్నించారు.

### మొత్తం వ్యవహారమంతా చీకట్లో జరిగిందని ఎలా చెబుతారు?

ముఖ్యమంత్రికి, కేబినెట్‌కు సీమెన్స్.. డిజైన్ టెక్ సంస్థలు పూర్తి ప్రజంటేషన్ ఇచ్చాకే.. మొత్తం ప్రాజెక్ట్‌కు రూ.3,300కోట్లకు నాటి కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఈ విషయం కూడా నోట్ ఫైల్ లో చాలా క్లియర్ గా ఉందని కేశవ్ చెప్పారు.

### ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు 13 సంతకాలు పెట్టారు అంటున్నారు..

చంద్రబాబు.. ఈ గంటలో, ఇప్పుడే డబ్బు విడుదల చేయమని సంతకాలు పెట్టారా? ఎస్ఎస్‌డీసీ (స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఏర్పాటు చేయమని ఒక సారి సంతకం పెట్టారు. దానికి సంబంధించిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్.. ఇతర కమిటీల ఏర్పాటును అమోదిస్తూ మరో సంతకం పెట్టారు. తరువాత దాన్ని అప్రూవ్ చేస్తూ మరో సంతకం.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ను అప్రూవ్ చేస్తూ మరో సంతకం పెట్టారు. ఆ బోర్డ్ కు చైర్మన్ జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లికార్జున రావు... మరో వ్యక్తి శ్రీనిరాజు కీలక సభ్యులుగా వ్యవ హరించారు. నిజంగా డబ్బులు కొట్టేయాలని చంద్ర బాబుకు ఉంటే బయటివాళ్లను ఎందుకు పెడతారు? బడ్జెట్ అప్రూవల్ చేస్తూ.. సుబ్బారావుని స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా అపాయింట్ చేస్తూ మరో సంతకం పెట్టారు. మంత్రివర్గం తీర్మానం పై మరోసారి సంతకం పెట్టారు. అపర్ణ అనే ఆమె అపాయింట్ మెంట్‌కు సంబంధించిన ఫైల్ ర్యాటిఫికేషన్ నోటిఫికేషన్ కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్లినప్పుడు మరోసంతకం పెట్టారు? అకడమిక్ సెంటర్లకు.. క్లస్టర్ల ఏర్పాటుకు సంబంధించి సంతకాలు పెట్టారు. అవన్నీ రొటీన్‌గా.. ప్రాసెస్ ప్రకారమే జరిగేవి. వాటిని ఎలా తప్పుపడతారు? ఇదే విషయం న్యాయస్థానాల్లో చెబితే సంతకాలు ఎలా పెట్టాలో చెప్పండి అంటూ జగన్ ప్రభుత్వాన్నే నిలదీస్తుంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఐటీడీ వాల్యుయేషన్‌కు సంబంధించి తానే స్వయంగా నిర్ణయం తీసుకున్నానని ప్రేమచంద్రారెడ్డే స్వయంగా గతంలో ఈడీ విచారణలో చెప్పారు.

- (మిగతా వివరాలు 5లో)

# జగన్ చేతిలో కీలు బొమ్మలా సీఐడీ చీఫ్ సంజయ్: వర్ల

అమరావతి: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏం చెబితే అదే చేస్తూ ఆయన చేతిలో కీలుబొమ్మలా సీఐడీ మారిందని, చట్టపరంగా నడుచుకోవాలనే విషయాన్ని బహుశా సీఐడీ చీఫ్ సంజయ్ మరిచిపోయినట్లు ఉన్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెదెపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ సీఐడి చీఫ్ సంజయ్ నడుచుకుంటున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఐడీని అడ్డుపెట్టుకుని తన రాజకీయ ప్రత్యర్థులపై కుట్ర సాధించేందుకు జగన్ దొంగ కేసులు పెడుతున్నారు. గతంలో జగన్ గొంతెమ్మ కోర్కెలు తీర్చలేక, జగన్ దగ్గర బానిసత్వం చేయలేక సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కానీ ఇప్పుడున్న చీఫ్ సంజయ్ మాత్రం అన్నింటికీ సిద్ధమై ఉన్నాడు. సంజయ్ మీద ఏదో అవినీతి కేసు ఉంది. దానిని అడ్డంపెట్టుకొని సంజయ్ ను ఆటాడిస్తున్నారని మా సందేహం. ఓ ముఖ్యమైన కేసు దర్యాప్తులో ఉండగా కోర్టు పరిధిలో చర్చలు జరుగుతున్నపుడు ఆ కేసు గురించి సీఐడీ హైదరాబాద్ లో, ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టడం ఏంటి? సుప్రీమ్ కోర్టును ప్రభావితం చేయటానికా? జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం మీ కళ్లలో రక్తాన్ని ఎందుకు చూసుకుంటున్నారు?



నంద్యాలలో చంద్రబాబుని అరెస్ట్ చేసేటప్పుడు డీఐజీ రఘురాంరెడ్డి, పోలీసులు నడుచుకున్న తీరు సరైనదేనా అని ఒక్కసారి సంజయ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చంద్రబాబు అరెస్ట్ సమయంలో వీడియో కాల్ ద్వారా సీఐడీ అధికారులు ఆ ప్రక్రియను లండన్ లో ఉన్న జగన్ కి చూపించటం నిజం కాదా? ధైర్యముంటే సీఐడి చీఫ్ దీనికి సమాధానం చెప్పాలి. మీడియా సమావేశం పెట్టి నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కేసు దర్యాప్తులో ఎక్కడా కూడా సీఐడీ అధికారులు పారదర్శకత చూపించ లేదనేది నిజం. చంద్రబాబుకి మద్దతు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తే రాజకీయ ఉపన్యాసం చేశారని సంజయ్ కోర్టులో చెప్పటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం. రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి 14 గంటలు పట్టిందంటే దానికి కారణం పోలీసులు, ప్రభుత్వ అసమర్ధత కాదా? రూట్ క్లియర్ చేయలేకపోవటం మీ చేతగాని తనం కాదా? చంద్రబాబు దేశ సంపదని ఆ నాడు ప్రధాని మన్మోహన్ సింగే అన్నారు. కానీ చంద్రబాబుకి భద్రత కల్పించటంలో రాష్ట్ర పోలీసులు విఫలమయ్యారు. గతంలో రాష్ట్ర సీఐడీకి మంచి పేరు ఉండేది. ప్రస్తుతం జగన్ హయంలో పూర్తిగా దిగజారిపోయి ఉనికి కోల్పోతుందని వర్ల రామయ్య విమర్శించారు.

### సంక్షేమం పేరుతో ఏపీలో పెద్ద ఎత్తున అవినీతి

## గేదెల కొనుగోళ్లలో రూ. 2,887 కోట్ల కుంభకోణం

గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ చేయూత ద్వారా కొనుగోలు చేసిన వాటిల్లో 3 లక్షల 85 వేల గేదెలు మాయం అయ్యాయని జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గేదెల అదృశ్యం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందన్నారు. ఏపీలో 3,85 వేల పాడి పశువులు కనిపించడం లేదని అధికారులు తేల్చారని పేర్కొన్నారు. పశువుల అదృశ్యం వెనుక పెద్ద స్కాం ఉందన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా పాడి పశువులు కొనడానికి కేబినెట్ తీర్మానించిందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 2,08,790 పశువులు కొనుగోలు చేసినట్లు పశు సంవర్ధక శాఖ మంత్రి చెబితే, 3,94,000 పశువులు కొనుగోలు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి అసెంబ్లీలోనే మరుసటి రోజు చెప్పారన్నారు.

దాదాపు మూడు లక్షకు పైగా పశువుల లెక్కలు మార్చారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. పాల వెల్లువను వైసీపీ పాపాల వెల్లువగా మార్చారన్నారు. మరీ దారుణమేమిటంటే.. అధికారులు లెక్కలు తీస్తే కేవలం 8 వేల పశువులు మాత్రమే క్షేత్ర స్థాయిలో ఉన్నాయన్నారు. అంటే ఒక గేదెను చాలా పేర్లతో కొనుగోలు చేసినట్లు చూపించారన్నారు. గేదెల కొనుగోలులో 2887 కోట్ల రూపాయల మేర కుంభకోణం జరిగిందని మనోహర్ తెలిపారు. సంక్షేమం పేరుతో ఏపీలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్నారు. బీహార్‌లో పశుదాణా కుంభకోణం జరిగినట్లు ఏపీలో కూడా గేదెల కొనుగోళ్ల స్కాం జరిగిందన్నారు. ఈ స్కాంపై సీఎం జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ హయాంలో 50,000 గేదెలు కొనుగోలు చేయడానికే చాలా ఇబ్బంది పడ్డారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## లిక్కర్ మీద సీఎం జగన్ లక్ష కోట్లు సంపాదించారు: అనిత

విశాఖ: మద్యం మీద సీఎం జగన్ లక్ష కోట్లు సంపాదించారని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. గురువారం అనిత మీడియాతో మాట్లాడుతూ దమ్ముంటే మద్యం స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కావల్సిన మద్యం బ్రాండ్లు ఏపీలో ఉండవు. ఏపీలో ఉన్న బ్రాండ్లు ప్రపంచంలో ఉండవు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అన్నారు.. ఆ తర్వాత దశల వారీగా మద్యపాన నిషేధం అన్నారు... ఈ మాట కూడా తప్పారు. మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని జగన్ అన్నారు.. ఆ మాట మీద ఉంటారా?, మద్యం మీద పురంధేశ్వరి మాట్లాడితే విజయ సాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని తప్పుపట్టారు.

చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ రావడం అందరికీ సంతోషంగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ చంద్రబాబుకు నీరాజనం పట్టారు. రాజమండ్రి నుంచి ఉండవల్లిలోని ఇంటికి చేరడానికి 14 గంటల సమయం పట్టింది. బెయిల్ వచ్చే ముందు రోజు కూడా అక్రమ కేసులు పెట్టారు. మద్యంలో అవినీతి చేసి జగన్ లక్ష కోట్లు సంపాదించారు. ఇపుడు గతంలో మద్యంలో అక్రమాలంటూ చంద్రబాబు, కొల్లు రవీంద్రపై కేసులు పెడతారా?, ఒకవేళ కేసు పెడితే అప్పటి ఐఏఎస్ అధికారి అజయ్ కల్లం రెడ్డిపై పెట్టాలి. డబ్బు మదం ఉన్న వాళ్లే మద్యం తాగుతారన్న మంత్రి బొత్స వ్యాఖ్యలు తప్పు బడుతున్నాం. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న బొత్స ఈ విధంగా మాట్లాడటం తగదన్నారు. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆయన సీనియారిటీ తగినట్లుగా ఉందని అనిత వ్యాఖ్యానించారు.

### చంద్రబాబు తప్పు చేయలేదని నమ్మారు కాబట్టే..

## ప్రజాభిమానం కట్టలు తెంచుకుంది: పయ్యావుల

(4వ పేజీ తరువాయి)

కేంద్రప్రభుత్వ సంస్థ సీబీటీడీ కూడా చంద్రబాబు కోసం ఆయన చెప్పినట్లే పనిచేసిందన్నట్లు మాట్లాడితే ఎలా అని పయ్యావుల తప్పుబట్టారు.

**ఐఏఎస్ అధికారి ఏం చెప్పింది.. ఈ ప్రభుత్వం ఏం మాట్లాడుతోంది?**

ఐఏఎస్ అధికారి సునీతకు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన ఫైల్‌పై అవగాహనే లేదని చెప్పాలి. నవంబర్ 13న ఆమె వద్దకు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొ రేషన్ ఫైల్ వెళితే, ఆమె ఫైల్ చదవకుండానే.. రూ.370కోట్లు ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ద్వారా వెళ్లలేదని, తమ అనుమతి పొందలేదని రాశారు. ఆమె తన అభిప్రాయం చెప్పాక ఆమె కింద ఉండే అధికారుల్లో ఎవరో అమ్మా.. ఇది ఎప్పుడో మనశాఖ అనుమతి పొందింది. దానికి సంబంధించి ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ఒక హెడ్ ను నియమించిందని చెప్పాక కింద మరలా చిన్న అక్షరాలతో పాత ఫైల్‌లో ఉంది (seen the old file) అని రాశారు. అదీ ఆమె అవగాహన. బడ్జెట్ అప్రూవల్ అయిన ఫైల్ లోని అంశాలను తిరగదోడే అధికారం ఐఏఎస్ అధికారికి ఉంటుందా? స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి.. పరిశీలనకు గుజరాత్ వెళ్లిన ఏపీ బృందంలో సునీత కూడా ఉన్నారు. గుజరాత్ వెళ్లొచ్చాక అక్కడ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ బ్రహ్మాండంగా పనిచేస్తోంది అని అభిప్రాయపడ్డారు. రెండు ప్రతిష్టాత్మకమైన సంస్థలైన సీమెన్స్.. డిజైన్ టెక్ లు గుజరాత్ లో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను ఎలా అమలుచేశాయో... వాస్తవాలతో వివరిస్తూ.. మరో ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ అద్భుతంగా ఫైల్ లో వివరణ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం ఇక్కడ రెండు వాయిదాల్లో సీమెన్స్ సంస్థకు డబ్బులు ఇస్తోందని.. కానీ గుజరాత్ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి నిధులు విడుదల చేశాయని కూడా చెప్పారు. ఆ విధంగా సునీతకు వచ్చిన అనుమానాలను ఆమె పై అధికారిగా ఉన్న పీవీ రమేశ్ పూర్తిగా నివృతి చేశారు. మొత్తం జరిగిన వ్యవహారం ఇదీ. ఇంత స్పష్టంగా ఒకదాని తర్వాత ఒకటి మొత్తం ప్రక్రియ అంతా ఎంతో పారదర్శకంగా జరిగింది. ఈ వాస్తవాలు కోర్టులు గ్రహిస్తే ఈ ప్రభుత్వం ముఖాన ఉమ్మేయడం ఖాయమని కేశవ్ తేల్చిచెప్పారు

### చంద్రబాబు నాయుడు ర్యాలీపై బేగంపేట పోలీసుల కేసు

హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబుపై హైదరాబాద్‌లోని బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం సాయంత్రం బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసానికి అనుమతి లేకుండా ర్యాలీ తీశారంటూ సబ్ ఇన్స్పెక్టర్ జయచందర్ పిర్యాదు మేరకు నమోదు చేశారు. రెండుగంటలు రోడ్లపై న్యూసెన్స్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రెటరీ జీవీజీ నాయుడు తో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. సుమారు 400మంది ర్యాలీలో పాల్గొన్నారని పోలీసులు పేర్కొన్నారు.

### వైసీపీలో అసమ్మతి సెగలు

## పార్టీలో ఎదురవుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తెచ్చిన బాలినేని

అమరావతి: ప్రకాశం జిల్లా వైసీపీలో అసమ్మతి సెగలు రేగుతున్నాయి. భూములకు సంబంధించి అక్రమాలపై పోలీసుల తీరుతో అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం సీఎం జగన్‌ను కలిశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై అసంతృప్తితో ఉన్న బాలినేని ఒంగోలులో భూఅక్రమాల్లో తనపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చినట్లు తెలిసింది. తనపై వచ్చిన ఆరోపణలపై సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఈ సందర్భంగా బాలినేని కోరినట్లు తెలిసింది. భూ అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాలినేని గట్టిగా కోరారు. పార్టీలో ఎదురవుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తెచ్చారు. ఇదే విషయమై వైవీ సుబ్బారెడ్డి కుట్రలు చేస్తున్నారని గతంలో సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డికి బాలినేని ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

### మాజీ ఎమ్మెల్యే బొల్లినేని సహా 11 మందిపై కేసు

నెల్లూరు: నెల్లూరు జిల్లా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు సహా 11 మందిపై జలదంకి పోలీసులు కేసు నమోదు చేశారు. జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు జైలు నుంచి విడుదలైన సందర్భంగా జలదంకిలో టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటుండగా ఎస్ఐ ఆదిలక్ష్మి అడ్డుకున్నారు. దీంతో మిఠాయిలు పంచితే తప్పా అని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ప్రశ్నించారు. తనకే ఎదురు చెబుతారా అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలపై ఎస్ఐ ఆదిలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఫిర్యాదుతో బొల్లినేని రామారావు సహా 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## తిరుమలలో నిబంధనలు ఉల్లంఘించిన మంత్రి రోజా వ్యక్తిగత ఫొటోగ్రాఫర్

- అన్యమత గుర్తు ఉన్న చెయిన్‌తో గొల్లమండపం ఎక్కిన ఫొటోగ్రాఫర్ స్టెయిన్
- తిరుమలలో అన్యమత గుర్తులపై నిషేధం
- రోజా తిరుమల వచ్చిన ప్రతిసారీ పవిత్రతకు భంగం వాటిల్లుతోందంటున్న భక్తులు



తిరుమల: ఏపీ మంత్రి రోజా మరోమారు వివాదంలో చిక్కుకున్నారు. ఆమె వ్యక్తిగత ఫొటో గ్రాఫర్ అన్యమత గుర్తులు ఉన్న గొలుసు మెడలో ధరించి తిరుమల శ్రీవారి ఆలయం వద్ద గొల్లమండపం ఎక్కడం వివాదాస్పదమైంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో మంత్రి రోజా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ స్టెయిన్ కూడా ఉన్నాడు.

తిరుమలలో అన్యమత గుర్తులపై నిషేధం ఉంది. అలిపిరి టోల్‌గేట్ వద్దే భక్తులను తనిఖీ చేసి కొండపైకి పంపుతారు. అయితే, స్టెయిన్ మాత్రం నేరుగా అన్యమత గుర్తు ఉన్న గొలుసు ధరించి తిరుమల వచ్చాడు. ఆలయం ఎదురుగా ఉన్న గొల్లమండపం వద్ద తన మెడలో ఉన్న గుర్తును ప్రదర్శించాడు. ఇది చూసిన భక్తులు విస్తుపోయారు. రోజా తిరుమల వచ్చిన ప్రతిసారి వెంట స్టెయిన్ కూడా ఉంటాడని, ఈ లెక్కన చూస్తే ప్రతిసారీ తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లుతున్నట్లేనని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

### జగన్‌లా వేల కోట్లు దోచుకోకుండా..

# ఇసుకను ఉచితంగా ఇవ్వటమే చంద్రబాబు చేసిన నేరమా: పట్టాభి

- ఇసుక, మద్యంపై తప్పుడు ఎఫ్ఐఆర్ లు సృష్టించడమంటే జగన్ రెడ్డి తన ఇంటికి తానే నిప్పంటించుకున్నట్లే
- అవినీతి తిమింగలం వెంకరెడ్డిని, అతన్ని ఆడిస్తున్న పెద్దిరెడ్డి, ఇసుకాసురుడు జగన్ రెడ్డిని వదిలే ప్రసక్తే లేదు

అమరావతి: సైకో జగన్‌రెడ్డి పిచ్చి రోజురోజుకీ పతాకస్థాయికి చేరుతోందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్ మెంట్ కేసు.. ఫైబర్ నెట్.. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులకు సంబంధించి ఒక్క సాక్ష్యాధారం కూడా ప్రజలముందు, న్యాయ స్థానాల ముందు ఉంచలేక.. ప్రజల్ని నమ్మించడానికి నానా తిప్పలు పడుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటల్లోనే వెల్లడయిందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న ఆదరణ తగ్గలేదన్న అక్కసు తో నాలుగు రోజుల క్రితం మద్యం కేసు పెట్టిన జగన్ సర్కార్ తాజాగా ఆయనపై ఇసుక కేసు పెట్టిందని దుయ్యబట్టారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం సాయంత్రం పట్టాభి విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తాజాగా చంద్రబాబుపై ఇసుక కేసు నమోదు చేసిందన్నారు. మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రబాబుపై కొత్తగా ఎఫ్.ఐ.ఆర్: 19/2023ని నమోదు చేశారు. ఈ వెంకటరెడ్డి అనే వ్యక్తి ఇసుక టెండర్లలో జరుగుతున్న గోల్‌మాల్‌కు ప్రధాన సూత్రధారి. జగన్మోహన్‌రెడ్డి ఇసుక మాఫియాతో రూ.40వేల కోట్లు మింగేయడం వెనకున్న ప్రధాన పాత్రధారి. వెంకటరెడ్డి పెద్ద అవినీతి తిమింగలం. ఇంకా చెప్పాలంటే తిమింగలం కంటే ఎక్కువే. అలాంటి వ్యక్తి ఫిర్యాదు చేయడం.. ఈ ప్రభుత్వం చంద్రబాబుపై తప్పుడు కేసు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

వెంకటరెడ్డి అక్టోబర్ 3 న ఫిర్యాదు చేస్తే., నవంబర్ 1వ తేదీన జగన్‌సర్కార్ రూపొందించిన ఎఫ్.ఐ.ఆర్‌లో ప్రధానంగా.. చంద్రబాబు ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాడు.. అలా అందించడమే నేరం.. అని పేర్కొన్నారు. ఇసుకాసురుడు జగన్‌రెడ్డిలాగా చంద్రబాబునాయుడు ఇసుక దోపిడీ చేయలేదు కాబట్టి, జగన్ లాగా రూ.40వేల కోట్లు కొట్టేయలేదు కాబట్టి, ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాడు కాబట్టి.. అది ఈ సైకో ముఖ్యమంత్రి దృష్టిలో, అవినీతి తిమింగలం వెంకటరెడ్డి దృష్టిలో పెద్ద నేరం అని పట్టాభి విమర్శించారు

చంద్రబాబునాయుడు ఉచితంగా ప్రజలకు ఇసుక అందించడం వల్ల.. ప్రభుత్వానికి సీనరేజ్.. టెండర్ల వేలం రూపంలో వచ్చే వేలకోట్లు రాకుండా పోయాయని, దానివల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్రమైన నష్టం జరిగిందని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. అలానే ఎఫ్.ఐ.ఆర్‌లో గత ప్రభుత్వం విడుదలచేసిన కొన్ని జీవోలను కూడా ఉదహరించారు. వాటిలో ప్రధానంగా ఇసుక రీచ్ లకు సంబంధించి చంద్రబాబునాయుడు సమీక్ష చేసి, ఇసుక రీచ్‌లను డ్వాక్రాసంఘాలకు అప్పగిస్తూ... జీవో నెం- 94ని 2014 అగస్టు 28న విడుదల చేశారు. ఆ జీవోలో చాలా స్పష్టంగా నాటి టీడీపీ ప్రభుత్వం ఏపీఎండీసీని నోడల్‌ఏజెన్సీగా నియమించి,దాని ద్వారా మహిళా సమాఖ్యలకు ఇసుక రీచ్‌లు అప్పగించాలని.. తద్వారా వచ్చే లాభాలలో 25శాతం ఆదాయం మహిళా సంఘాలకు దక్కేలా చేయాలని ఆదేశించారు. మహిళలు తమకాళ్లపై తాము నిలబడేలా.. ఆర్థికంగా నిలదొక్కుకునేలా వారికి రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లు కట్టబెట్టడమే జగన్ రెడ్డి దృష్టిలో చంద్రబాబు చేసిన నేరం. డ్వాక్రా సంఘాలకు ఇసుక రీచ్‌లు అప్పగించాక.. ఆనాడు కూడా జగన్‌రెడ్డి... అతని అవినీతిపార్టీ అత్యంత దారుణంగా మహిళా సమాఖ్యల ముసుగులో ఇసుక దోచేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేయడంతో..నాటి ప్రభుత్వం మరలా దానిపై సమీక్ష చేసి 2016, జనవరి 1వ తేదీన జీవో నెం-20ని విడుదల చేసింది. జీవో నెం-20లో ఇసుకకు సంబంధించి ఆక్షన్ విధానంలో టెండర్లు పిలవాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగా క్యూబిక్ మీటర్ రూ.550లకు అంటే టన్ను ఇసుక సుమారుగా రూ.344 లకు మించకుండా ఇసుక రీచ్‌లు నిర్వహించాలని.. దానికి సంబంధించి టెండర్లు పిలవాలని నిర్ణయించుకున్నాకే నాటిప్రభుత్వం జీవో నెం-20ని విడుదల చేసింది.

ఆ తరువాత కూడా అనేకరకాలుగా వైసీపీ పదేపదే పనిగట్టుకొని మరీ నిరాధార ఆరోపణలు ఇసుక తవ్వకాలపై చేస్తుండటంతో చివరకు నాటి చంద్రబాబు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ప్రజలకు అందివ్వాలనే నిర్ణయానికి వచ్చింది. దానిలో భాగంగా అంతకు ముందు ప్రారంభించిన ఇసుకటెండర్ల ప్రక్రియను జీవో నెం-43 ద్వారా రద్దుచేసింది. 2016 మార్చి 2 నుంచి ఇసుకను పూర్తి ఉచితంగా ప్రజలకు అందిద్దామనే ఆలోచనకు శ్రీకారం చుట్టింది. ఉచిత ఇసుక విధానం కోసం చంద్రబాబు ప్రభుత్వమిచ్చిన జీవో నెం-43లో అప్పటివరకు అమల్లోఉన్న అన్ని జీవోలను రద్దుచేస్తు న్నట్టు పేర్కొంది. అలానే గతంలో టెండర్ ప్రాసెస్ లో పాల్గొన్నవారికి వారు చెల్లించిన నిర్ణీత రుసుముని కూడా వెనక్కు ఇచ్చేయాలని ప్రభుత్వం సదరు జీవోలో పేర్కొంది. అంతేగాకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసేవారిపై భారీగా పెనాల్టీలు వేసేలా, అలా చేసే వారికి జైలు శిక్షలు పడేలా జీవోనెం-42, జీవోనెం-35 విడుదల చేసింది.

## మహిళలు బాగుపడటం... ఆర్థికంగా బలపడం ఈ సైకో ముఖ్యమంత్రికి ఇష్టం లేదు

ఇవన్నీ గమనిస్తే... చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలు ఆర్థికంగా బలపడాలన్న సదుద్దేశంతో తొలుత రాష్ట్రంలోని ఇసుక రీచ్ లను డ్వాక్రా సంఘాలకు కట్టబెట్టే ఆలోచన చేస్తే...దాన్ని ఈ సైకో జగన్ రెడ్డి..అతని పార్టీ తప్పుపట్టాయి. మహిళలు బాగుపడటం ఈ జగన్ రెడ్డికి ఇష్టం లేదు కాబట్టే...దాన్ని కూడా తప్పు పట్టారు. సరేలే అని తర్వాత పారదర్శకంగా టెండర్లు పిలిచి.. ఇసుక రీచ్ లు నిర్వహిద్దామనుకుంటే అ విధానంపై కూడా రకరకాల విమర్శలు చేశారు. దాంతో ఇవన్నీ కాదని దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజలకు ఉచితంగా ఇసుక ఎందుకివ్వకూడదని ఆలోచించి చంద్రబాబు గొప్ప నిర్ణయం తీసుకుంటే.. దాన్ని కూడా తప్పుపడుతూ.. ఈ ఇసుకాసురుడు జగన్ రెడ్డి, ఇప్పుడు చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టించాడు. చంద్రబాబునాయుడు ప్రజలకు ఉచితంగా ఇసుక అందివ్వడం అన్యాయం అంటున్న ఈ సైకో ముఖ్యమంత్రి.. ఈ అవినీతి ప్రభుత్వం ఏది న్యాయమో



చెప్పాలి. నాలుగేళ్లలో ఇసుకదోపిడీతో రూ.40వేలు కోట్లు మింగేయడం న్యాయమా? గతంలో టీడీపీ ప్రభుత్వంలో రూ.1200 నుంచి రూ.1500లకు దొరికిన ట్రాక్టర్ ఇసుకను ఈ ఇసుకాసురుడు రూ.5వేల నుంచి రూ.8 వేలకు అమ్ముకోవడం న్యాయమా? లారీ ఇసుకను రూ. 40 నుంచి రూ.50 వేలకు అమ్ముకోవడం ధర్మమా? మంత్రి పెద్దిరెడ్డి.. ఇతర మంత్రులు..వైసీపీ నేతలు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించి జేబులు నింపుకోవడం న్యాయమా? జగన్ రెడ్డి దృష్టిలో దోపిడీయే న్యాయం.. ధర్మమని పట్టాభి దుయ్యబట్టారు.

## దళిత మహిళ పీతల సుజాత ఏం తప్పు చేసిందని ఏ-1గా పెట్టారో ముఖ్యమంత్రి చెప్పాలి

ఇసుకకు సంబంధించి ఈ సైకో రెడ్డి పెట్టించిందే తప్పుడు కేసు అయితే., దానిలో దళిత మహిళను ఏ-1 గా చేరుస్తారా? పీతల సుజాత ఏం తప్పు చేసిందని ఆమెపై కేసు పెట్టారు? ఇసుకాసురుడు జగన్ రెడ్డి తొత్తుగా మారి రాష్ట్రంలోని ఇసుకను పప్పు బెల్లాల్లా మింగేస్తున్న పుంగనూరు పెద్దిరెడ్డిని వదిలేసి దళితమహిళను అన్యాయంగా మీ కక్ష సాధింపులకు బలిచేయాలని చూస్తారా? పీ.ఎల్.ఆర్ అనే స్టిక్కర్ ఉంటే చాలు.. వందలాది ఇసుక లారీలు నేరుగా ఏపీ నుంచి బెంగుళూరుకు తరలిపోతున్నాయి.. అవేవీ వెంకటరెడ్డికి కనిపించడం లేదా? ఏ-1 పీతల సుజాత అయితే.. ఏ-2 చంద్రబాబు..ఏ-3 చింతమనేని ప్రభాకర్.. ఏ-4 దేవినేని ఉమామహేశ్వరరావులా? దేవినేని ఉమామహేశ్వరరావు చేసిన తప్పేంటయ్యా అంటే నిత్యం ఈ ప్రభుత్వ దోపిడీ.. అవినీతిని ప్రశ్నించడం. దేవినేని ఉమాపై తప్పుడు కేసు పెట్టించడం కాదు.. మైలవరం వీరప్పన్ వసంత కృష్ణ ప్రసాద్ పై పెట్టాలి. దమ్ముంటే ఇసుక దోపిడీలో మునిగితేలుతూ వందలకోట్లు మింగేస్తున్న వైసీపీనేతలు..మంత్రులపై కేసులు పెట్టాలని పట్టాభి డిమాండ్ చేశారు.

తప్పుడు కేసులతో జగన్‌రెడ్డి.. చంద్రబాబుని వేధించి తన రాజకీయ కుట్రలు అమలు చేస్తున్నాడని ప్రజలు గ్రహించారు కాబట్టే.. ఆయనకు నాలుగు రోజుల క్రితం బ్రహ్మరథం పట్టారు. రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు రావడానికి చంద్రబాబుకి 14 గంటల సమయం పట్టడంతో జగన్ రెడ్డికి..సజ్జల రామకృష్ణారెడ్డికి పిచ్చిపట్టినట్టైంది. ఆ పిచ్చితోనే రోజుకో తప్పుడు కేసుని తెరపైకి తెస్తున్నారు.

చంద్రబాబు తీసుకొచ్చిన ఉచిత ఇసుకవిధానం రద్దుచేసిన జగన్.. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ అనేకంపెనీకి ఇసుకరీచ్ లు అప్పగించి, దాన్ని అడ్డంపెట్టుకొని ఇష్టానుసారం దోపిడీ చేశాడు. ఇసుక ద్వారా నాలుగున్నరేళ్లలో రూ.40 వేలకోట్లు మింగిన జగన్ రెడ్డి.. కొత్తగా తమ్ముడు అనిల్ రెడ్డికి..తన బినామీలకు ఇసుక రీచ్ లు అప్పగించడానికి కొత్త టెండర్లు పిలవడానికి సిద్ధమయ్యాడు. ఇసుక రీచ్ లలో కేవలం నగదు చెల్లింపులకు మాత్రమే ఎందుకు అనుమతిచ్చాడో జగన్ సమాధానం చెప్పాలి. జగన్ ఇసుక దోపిడీపై సీబీఐ విచారణకు టీడీపీ డిమాండ్ చేసిందని.. గతంలో ఇసుకాసురుడి ఇసుక దోపిడీని చంద్రబాబునాయుడు ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారన్న అక్కసుతోనే ఈ ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టింది. ఇసుక, లిక్కర్ అంశాలకు సంబంధించి తప్పుడుకేసులు పెట్టిన జగన్ రెడ్డి.. తన తాడేపల్లి కొంపకు తానే నిప్పంటించుకున్నాడు. వాటికి సంబంధించి ఈ ప్రభుత్వం నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్ లే భవిష్యత్‌లో జగన్మోహన్ రెడ్డిని దహిస్తాయని పట్టాభి హెచ్చరించారు.

## వెంకటరెడ్డిని వదిలే ప్రసక్తే లేదు, జగన్ పిచ్చి సజ్జలకు అంటింది

తప్పుడు కేసు పెట్టిన వెంకటరెడ్డి.. ఏదో ఘనత సాధించానని చంకలు గుద్దుకుంటే ఈ రోజుతో పోదు. వెంకటరెడ్డిని వదిలే ప్రసక్తే లేదు. తాడేపల్లి కొంపలోని వారి మోచేతి నీళ్లు తాగుతూ.. వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి చేసే ప్రతిపని.. తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్ లో వారి మెడకే చుట్టుకుంటుంది. రాష్ట్రంలో జరిగే ఇసుక మాఫియా పై సీబీఐ విచారణ జరిగేవరకు.. టీడీపీ ఈ అంశాన్ని వదిలిపెట్టదు. ప్రతిదానికి మీడియా ముందుకొచ్చి మాట్లాడే సజ్జల సమస్య ఏమిటో అర్థమైంది. తాడేపల్లి ప్యాలె స్ లో ఉండే సైకో పిచ్చి అయనకు కూడా బాగా వంటపట్టినట్టుంది. అందుకే రోజూ మీడియా ముందుకొచ్చి పిచ్చికూతలు కూస్తున్నాడు. ఈ పిచ్చి తగ్గాలంటే.. భారతి రెడ్డిని అడిగి.. జగన్ పిచ్చితగ్గడానికి వాడే మందులు వాడాలి. లేదంటే జగన్ రెడ్డి మాదిరే.. లండన్ వెళ్లి పిచ్చి తగ్గించే డాక్టర్ల వద్ద చికిత్స పొందాలి. సజ్జల తన కడుపు మంట తగ్గడానికి కూడా జెలుసిల్, సుక్రాల్ సిరప్ లాంటివి వాడితే మంచిదని పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు.

## ఎన్జీటీ నివేదికను పూర్తిగా చదివే .. చంద్రబాబుపై ఫిర్యాదు చేశావా వెంకటరెడ్డి?

చంద్రబాబునాయుడి హయాంలో ఇసుకతవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తీవ్రంగా స్పందించిందని కూడా సైకో జగన్.. చంద్రబాబు పై నమోదు చేయించిన తప్పుడు ఎఫ్.ఐ.ఆర్‌లో ప్రస్తావిస్తూ, ఎన్.జీ.టీ కంప్లైంట్ నెం-935/2018ని ప్రస్తావించారు. జగన్ ప్రభుత్వం ఎఫ్.ఐ.అర్‌లో పేర్కొన్న ఎన్.జీ.టీ కంప్లైంట్‌కు సంబంధించిన తుదితీర్పుని ఎన్.జీ.టీ 2020, ఆగస్టు 24న ఇచ్చింది. ఆ తుది తీర్పులో చాలా స్పష్టంగా ఎన్.జీ.టీ తాము గతంలో నియమించిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికతో పూర్తిగా సంతృప్తి చెందామని, ఇంకా అదనంగా ఎలాంటి నివేదికలు ఇవ్వాల్సిన పనిలేదని అభిప్రాయపడుతూ.. నిపుణుల కమిటీ చాలా స్పష్టంగా ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి ఎటువంటి నష్టం జరగలేదని పేర్కొన్న అంశాన్ని ఎన్.జీ.టీ తన తీర్పులో ప్రస్తావించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తుది నివేదికను తొక్కిపెట్టి, వెంకటరెడ్డి తప్పుడు ఫిర్యాదు చేయడం.. ఈ సైకో ముఖ్యమంత్రి తప్పుడు కేసు పెట్టడం.. ఇదీ వీళ్ల వరస అని పట్టాభి విమర్శించారు.

గత ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం అంతా పారదర్శకంగా అమలైతే.. జగన్ రెడ్డి ఇసుకదోపిడీపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్నిసార్లు హెచ్చరించిందో, ఎన్నివందలకోట్ల జరిమానా జగన్ ప్రభుత్వానికి విధించిందో లెక్కేలేదు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు ఇచ్చిన పరిధిదాటి అదనంగా ఇసుక తవ్వకాలు జరిపారని నిర్ధారిస్తూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంతజిల్లా చిత్తూరులో అక్రమ ఇసుక రవాణాపై రూ.18 కోట్ల జరిమానా విధించిన మాట వాస్తవంకాదా? కంప్లైంట్ నెం 152 /2021, 53/2022, 187/2021లలో ఎన్.జీ.టీ ఇచ్చిన ఉత్తర్వులపై వెంకటరెడ్డి ఏం సమాధానం చెబుతాడు. 2019జూన్ తర్వాత ఎన్.జీ.టీ ఉత్తర్వుల పై ఈ సైకో ప్రభుత్వం ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేయదా..పరిధికి మించి ఇసుక తవ్వకాలు జరిపిన మంత్రి పెద్దిరెడ్డిని.. వైసీపీ నేతల్ని శిక్షించదా? సాక్షాత్తూ మంత్రి సొంతజిల్లాలో జరిగే ఇసుకదోపిడీ.. మంత్రి నిర్వాకాలు ముఖ్యమంత్రికి తెలియవా? గుంటూరు జిల్లాకు చెందిన నాగేంద్రకుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఎన్.జీ.టీ కంప్లైంట్ నెం-187/2021కు సంబంధించి ఇచ్చిన ఆర్డర్లోని ఆదేశాలపై వెంకటరెడ్డి ఏం సమాధానం చెబుతాడు? ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా ఎందుకు నిలుపుదల చేయలేదో వెంకటరెడ్డి చెప్పాలి.రాష్ట్రంలో జరిగే ఇసుకతవ్వకాలు అన్నీ సక్రమమే అయితే ఎన్.జీ.టీ ఇసుక తవ్వకాలు ఆపేయమని ఎందుకు ఆదేశించిందో, కోట్లరూపాయల జరిమానాలు ఎందుకు విధిస్తుందో ముఖ్యమంత్రి, మంత్రి సమాధానం చెప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు.

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**2014-2019 మధ్య ఏపీ సిఎంగా చంద్రబాబు నాయుడు గారు ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం, బిడ్డల బంగారు భవిష్యత్ కోసం, భావితరల జీవితాల్లో సంతోషం నెలకొల్పడానికి చేసిన కొన్ని మంచి పనులు.**



# మమ్మల్ని మన్నించండి బాబు గారు..!

తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో టిడిపి అధినేత ఎన్.చంద్రబాబునాయుడు ప్రతి గంట, ప్రతి నిమిషం, ప్రతి సెకండ్ ప్రజల కోసమే పరిశ్రమించారు. అటు ఉమ్మడి రాష్ట్రాన్ని, ఇటు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. తెలుగు ప్రజల బిడ్డలకు మంచి భవిష్యత్తును అందించారు. అటువంటి నేతను అక్రమంగా అరెస్ట్ చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం 52 రోజుల పాటు జైల్లో పెట్టి ఇబ్బందులుకు గురిచేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేసిన అనేక మంచి పనులను అనేక మంది నెమరవేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, మా పిల్లల భవిష్యత్ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన నిన్ను ఓడించి తప్పు చేశామంటూ చాలా మంది పశ్చాతప పడుతున్నారు. ముఖ్యంగా 2014-19 మధ్య కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సీమాంధ్ర స్వరూపాన్నే మార్చేసిన ఆయన విజన్, విధానాలు, కృషి గురించి శ్రీనివాస్ నాయుడు అనే ఒక సామాన్యుడు "మమ్మల్ని మన్నించండి బాబుగారు" అంటూ ఒక ఆన్‌లైన్ బుక్‌ను తయారు చేశారు. రాష్ట్రంలో నాటి, నేటి పరిస్థితిని గమనించి కలత చెందిన విశాఖ పట్నానికి చెందిన ఈయన ఈ సంకలనాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ఆ బుక్‌లోని వివరాలు మీకోసం వరుస రోజుల్లో అందిస్తున్నాం...

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**1. యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్మార్ట్ ఆంధ్ర ప్రదేశ్ గా దేశంలోని అత్యంత సుందరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దారు.**



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**2.అందరికీ అందుబాటులో ఉండేలా రాష్ట్ర నడిబొడ్డున అమరావతిని రాజధానిగా నిర్ణయించారు.**




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**3.ల్యాండ్ పూలింగ్ పద్ధతి ద్వారా ప్రపంచంలో మొదటి సారిగా 35,000 ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వడానికి రైతులను ఒప్పించారు, అక్కడ రైతులు మరియు ప్రభుత్వం రెండూ విజయం సాధించాయి.**



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**4. ఉద్యోగులను హైదరాబాద్ నుండి అమరావతికి తరలించి అతి పెద్ద విజయం సాధించారు.**



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**5. ఐఐఎం, ఐఐటి సంస్థలను స్థాపించిన మొదటి సంవత్సరంలోనే పని చేయడం ప్రారంభమయ్యేట్లు చేశారు.**




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**6.అమరావతికి ప్రైవేట్ యూనివర్సిటీలు వచ్చేలా చేశారు.**




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**7.దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్ డీఐ)గా పేరొందిన కియా మోటార్స్ ను కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాకి తెచ్చారు, వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు రావడానికి కృషి చేశారు.**




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**8.పొరుగురాష్ట్రాన్ని వదిలేసి ఏపీకి హీరో మోటార్స్ సంస్థని వచ్చేట్టు చేశారు.**




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**9. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా ఏడాది వ్యవధిలో కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం చేశారు, దేశంలో నదుల అనుసంధానానికి నాంది పలికారు..**



# ఏపీ హేట్స్ జగన్..ఎందుకంటే..!

సంక్షేమం అందించడంలో తమకు ఎవ్వరూ సాటిరానని జగన్ రెడ్డి ఎప్పుడూ చెప్పుకుంటూ ఉంటారు. కానీ వాస్తవంలో సంక్షేమంపై జగన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని చాలా తక్కువ. టిడిపి ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే బడ్జెట్ నాలుగేళ్ల కాలంలో రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్ పెరిగింది. కానీ సంక్షేమం పెట్టిన ఖర్చు మాత్రం మొత్తం బడ్జెట్‌లో 16 శాతం మాత్రమే. అదే టిడిపి ప్రభుత్వ హయాంలో బడ్జెట్ తక్కువగా ఉన్నప్పటికీ మొత్తం ఖర్చులో 19 శాతం సంక్షేమంపై ఖర్చు పెట్టారు. అంతేకాక రాష్ట్రంలో యువత భవిష్యత్తును జగన్‌రెడ్డి నాశనం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపాధినిచ్చే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను మూసేశారు. రెండున్నర లక్షల ప్రభుత్వ ఖాళీ పోస్టులను భర్తీ చేస్తానని హామీనిచ్చి మాటతప్పారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో యువత సంసారానికి పనికిరాకుండా వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. అందుకనే ఏపీ ప్రజలు ముక్తకంఠంతో జగన్‌ను ద్వేషిస్తున్నారు. సంక్షేమం, యువత భవిష్యత్తు విషయాల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలా మోసం చేసిందో వివరిస్తూ ఒక బుక్‌ను టిడిపి విడుదల చేసింది. ఆ బుక్‌లోని వివరాల ప్రకారం....

## జగన్‌రెడ్డి ప్రభుత్వ బడ్జెట్ పెరిగింది - సంక్షేమం తరిగింది

**Spent on Welfare in the Budget**

| | Year | Toal Budget (Exp) | AP Budget - Spent on Welfare | % |
|---|---|---|---|---|
| టిడిపి ప్రభుత్వం | 2014-15 | 1,11,824 | 19133 | 17.11 |
| | 2015-16 | 1,13,049 | 18574 | 16.43 |
| | 2016-17 | 1,35,688 | 26025 | 19.18 |
| | 2017-18 | 1,56,999 | 31934 | 20.34 |
| | 2018-19 | 1,91,063 | 34793 | 18.21 |
| | Total | 7,08,623 | 130458 | 19.15 |

| | Year | Total Budget (Exp) | AP Budget - Spent on Welfare | % |
|---|---|---|---|---|
| జగన్ ప్రభుత్వం | 2019-20 | 2,27,974 | 43,790 | 19.21 |
| | 2020-21 | 2,24,789 | 40,000 | 17.79 |
| | 2021-22 | 2,29,779 | 37,000 | 16.1 |
| | 2022-23 | 2,57,257 | 31,500 | 12.24 |
| | Total | 9,39,799 | 1,52,290 | 16.2 |

*Source: CFMS, CAG and Budget Papers

## యువత భవితపై గొడ్డలి వేటు

- పేద, మధ్యతరగతి యువతకు ఉన్నత ఉద్యోగాలిచ్చే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మూసివేశారు.
- 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు.
- ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటనపై మడమ తిప్పాడు
- కేసుల మాఫీ కోసం ప్రత్యేక హోదా తాకట్టుపెట్టారు.
- స్వయం ఉపాధినిచ్చే సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించారు.
- కమిషన్ల కోసం, రాజకీయ కక్షలతో పరిశ్రమలపై దాడులు చేయించి పెట్టుబడుల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు.
- గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో యువతను సంసారానికి పనికిరాకుండా నిర్వీర్యం చేస్తున్నాడు.
- యువత భవిత కోసం సాగే లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి అడ్డమైన కేసులు పెట్టారు.

# కల్తీ మద్యం అమ్మి లక్షల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి

- చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై కేసు పెట్టడం హేయమైన చర్య
- మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పాణ్యం (చైతన్యరథం): నాలుగున్నర సంవత్సరాలుగా కల్తీ నాసిరకమైన మద్యం అమ్మి లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి.. చంద్రబాబు బాబు హాయంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడం హేయమని, నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని గౌరు దంపతులు తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. వారి స్వగృహం మాధవి నగర్ నందు వారు మాట్లాడుతూ.. బీసీల ద్రోహి జగన్ అంటూ ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బీసీ సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, జిల్లా కోశాధికారి పియూ మాదన్న,అర్జున్ నాయకులు ధనుంజయ, బీవీ చంద్ర, బివియన్ రాజు యాదవ్, పీజీ వెంకటేష్,మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల హృదయాలలో

# శాశ్వతంగా నిలిచిన నాయకుడు చంద్రబాబు

- రాజమండ్రి నుండి విజయవాడ వరకు చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం
- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



మల్కిపురం(చైతన్యరథం): రాష్ట్ర ప్రజల హృదయాలలో నిలిచిపో నిలిచిపోయిన నాయకుడు చంద్రబాబు అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యా రావు అన్నారు. క్లస్టర్ 5, కేశనపల్లి, పడమటిపాలెం గ్రామాల యూనిట్ 21 లో అడబాల బుజ్జి ఇంటి వద్ద జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ బూత్ కమిటీ కన్వీనర్లు, గ్రామశేఖ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ల సహకారం తో ప్రతీ ఇంటికి భవిష్యత్తు గ్యారంటీ పత్రాలను అందజేసి రాష్ట్రానికి చంద్ర బాబు ఆవశ్యకత ఏమిటో ప్రజలకు తెలియజే య్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని రాబోయే 45 రోజుల్లో పూర్తి చెయ్యాలని అన్నారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించిన ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 53 రోజుల పాటు జ్యూడీష్యల్ రిమాండ్ నుండి మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చిన చంద్రబాబు నాయుడుకు రాజమండ్రి నుండి విజయవాడ వరకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారని గొల్లపల్లి అన్నారు. ప్రజలు చూపించిన ఈ ఆదర అభిమానం చూస్తుంటే ప్రజల హృదయాలలో చంద్రబాబు నాయుడు ను భగవంతుడిలా కొలుసు న్నారని ఇటువంటి ఆదరణ ప్రపంచంలో ఏ నాయ కుడికి లేదని అటువంటి గొప్ప స్థానాన్ని సంపాదిం చుకున్న చంద్రబాబు నాయుడుని మాజీ మంత్రి గొల్లపల్లి అభినందించారు.

రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్ర మాన్ని గ్రామాలలో భాద్యత గా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, సర్పంచ్ యెనుముల నాగు, అడబాల బుజ్జి, మన్నే కొండలరావు, రాపాక అనంద్ కుమార్, అడబాల సాయిబాబా, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, కేతా శ్రీనివాస్, చాగంటి స్వామి, రాపాక నవరత్నం, తాడి పండు, పెదిరెడ్డి నర్సింహారావు, అంబ టి చిన్న, ఆకుల దుర్గారావు, దొంగ నాగేశ్వరావు, చిలకలపూడి దుర్గాప్రసాద్, బందెల పద్మ, కాంద్రేగుల భవానీ లావణ్య, రాపాక అరుణకుమారి, పనస సుజాత, అడబాల రమాదేవి, ముత్యాల దుర్గాదేవి, కదలి దుర్గ, మట్టా అనంత లక్ష్మి, అడబాల చంటి, పిండి సత్యనారా యణ, కట్టా వెంకటరమణ, పితాని సూరిబాబు, మంద బాబూరావు, ఆకుల బుజ్జి, చిట్టూరి సంతోష్, అల్లూరి మోహన్ రాజు, వలవల శేఖర్, కవురు శ్రీనివాస్, కదలి వెంకటరత్నం, దొంగ రమేష్, దొంగ లక్ష్మీప్రసాద్, యర్రంశెట్టి సత్యనారాయణ, అడబాల సత్యనారాయణ, అడబాల శ్రీనివాస్, అడబాల రామ్మూర్తి, అడబాల కనకం, బోణం త్రిమూర్తులు, అడబాల చిట్టిబాబు, దొడ్డా బాబులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ విస్తృత స్థాయి ప్రచారం

- తెదేపా ఇంచార్జి శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం) : చౌటపల్లి గ్రామంలో 2వ రోజు న వెదురు వెంకట నర్సి రెడ్డి క్లస్టర్ 5 లో, గొల్లమండల పిచ్చయ్య యూనిట్‌లో భవిష్యత్తు గ్యారెంటీలో సూపర్ సిక్స్ పథకాలను తెదే పా ఇన్చార్జ్ శావల దేవదత్ ఇంటింటికీ తిరిగి ప్రజలకు పథకాల గురించి వివరించారు. ప్రతి గడపకు తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, చిరునవ్వుతో ప్రజలను కలుసుకొని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశారు.

**అనంతరం ఆయన మిర్చి పంట పరిశీలన**

చౌటపల్లి గ్రామంలో రైతు కృష్ణారెడ్డి ఏకరానికి లక్షన్నర పెట్టుబడి పెట్టి మల్చింగ్ విధానంలో మిర్చి నారు వేసి, ఈ రోజున సమృద్ధిగా నీరు లేక నారు మొత్తం ఎండ వేడికి ఎండిపోయింది అని వాపోయారు. మిర్చి పంట నష్టం వలన 2.5 లక్షలు నష్టపోయాను, అలాగే 10 ఏకరాలు వరిపంట వేసి, దానివలన కూడా 3 లక్షల నష్టం చేకూరింది, ఈ సారి మొత్తం 5.5 లక్షలు నష్టపోయానని వాపోయారు.

**చెరువు కింద వేసిన వరి పంట నష్టం**

చౌటపల్లి లో 38 రైతులు, ఊర చెరువు కింద 40 ఎకరాలు, వరి పంట వేసి, చెరువులో నీళ్ళు లేక, కాలవా ద్వారా నీళ్ళు అందక, పంట అంతా ఎండిపోయి, తీవ్రంగా నష్టపోయాము అని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కింద అని ఏకారానికి 30 వెలు దాకా పెట్టుబడి అయ్యింది. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షు డు వెదురు వెంకట నర్సిరెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట రామిరెడ్డి, కారుమంచి సుబ్బారావు , కనకమేడల బుచ్చి సుందర రావు , గొల్లమందల పిచ్చయ్య , గుర్రాల నాగేంద్ర రెడ్డి, గొల్లమందల కాటయ్య , వేమిరెడ్డి కృష్ణారెడ్డి , బదుపుల గోపాల రావు , తెళ్లురి శ్రీనివాసరావు, గొల్లమందల గోపాలరావు , గుర్రాల వెంకటేశ్వర రెడ్డి , తల్లపురెడ్డి వెంకటరెడ్డి , తల్లపురెడ్డి కృష్ణారెడ్డి , వెన్నం కృష్ణారెడ్డి , గొల్ల రామకృష్ణ , గొల్లమందల అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబును మళ్ళీ అరెస్ట్ చేయాలన్న ఉద్దేశంతోనే తెరపైకి మరో కేసు..

- మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర లను నిందితులుగా చేర్చడం దారుణం
- జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రామచంద్రపురం ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం



కొత్తపేట (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మళ్లీ జైలులోనే ఉంచాలనే ఉద్దేశంతో వరుసగా కేసులు పెడుతున్నారని అంబేడ్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షు రాలు రెడ్డి అనంతకుమారి,రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యంలు అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. సీఐడి తాజాగా నమోదు చేసిన మద్యం కేసులో చంద్రబాబును కావాలనే ఇరికించారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ఇస్తే మరో కేసు లో అరెస్ట్ చేయా లన్న కుట్రతోనే తాజాగా మద్యం కేసు నమోదు చేశారన్నారు. దీర్ఘకాలం పాటు జైయిల్ లోనే ఉంచాలని మధ్యం కేసు నమోదు చేశారని వారు వాపోయారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైపల్యాలను ఎండగడుతూ జగన్ రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందునే తిరిగి మద్యం కుంభకోణాన్ని టిడిపి నేతలపై పెట్టి అణచివేసే కుట్రచేస్తున్నారన్నారు.అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి ఏమి సాధించలేదన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతిని అణచి వేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్ర పై తప్పుడు కేసులు పెట్టారని వారు మండిపడ్డారు.నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో 24 వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి నిసిగ్గుగా టీడీపీ ప్రభుత్వం పై, చంద్రబాబు పై నిందలు వేయడం దారుణమన్నారు. రాష్ట్రంలోని మద్యం అమ్మకాలు తయారీ, సరఫరా, డిస్టిలరీస్ పై జగన్ రెడ్డి సిబిఐ విచారణ కోరగలదా? అని వారు ప్రశ్నించారు.స్కిల్ డెవల్మెంట్ కేసులో చంద్రబాబు కు మధ్యంతర బెయిల్ వస్తుందని తెలిసే జగన్ తాను ఆడమన్నట్టు ఆడే వాసుదేవ రెడ్డి ద్వారా మద్యం కేసు పెట్టించాడని ఆరోపించారు.గతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్ లను తీసుకువచ్చి రెట్టింపు రేట్లకు అమ్ముతూ ప్రజల జేబులు గుల్ల చేశాడని అన్నారు.ఇలాంటి ఎన్నో అక్రమాలు చేసిన జగన్ రెడ్డి చంద్రబాబు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం అతడి పైశాచికత్వానికి నిదర్శనం అని అన్నారు.

# గిరిజన ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఎక్కడ?

- వైసీపీ ప్రభుత్వానికి మాజీ మంత్రి కిదారి శ్రావణ్ కుమార్ సూటి ప్రశ్న



అరకు (చైతన్యరథం): నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ ముగిరిగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో అరకు నియోజక వర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిదారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు నుదుట తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు,అరకువేలి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు సాగర మాజీ సర్పంచ్ చెడ్ల లక్ష్మి, అరకు పార్లమెంట్ టి ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి మాంద్యగురు స్వామి,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం,మాజీ జడ్పీటీసీ కూన రమేష్,మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ కమిడి భాస్కర్ రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కిన్నుబుద్ది సురేష్ కుమార్,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగరాజు, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, అరకువేలి మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న,అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నాయిక రమేష్,టీడీపీ సీనియర్ నాయకులు అబ్రాహాం,మోహన్ దాసు,గుజ్జెలి పండు,సిదరి దాసు, మంగుడు, శోభన్,పాంగి ఆనంద్,టీడీపీ యువ చట్టు అప్పలరాజు, కామేశ్వరరావు, తదితరులు మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు షూరిటీ ...భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



ఉరవకొండ (చైతన్యరథం) : ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు " బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ " కార్యక్ర మం.. ఉరవకొండ నియోజక వర్గం కూడేరు మండలం బ్రాహ్మ ణపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక "భవిష్యత్తుకు గ్యారంటీ" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలుచేసే పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కురుగుంట బ్రహ్మయ్య,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కురుగుంట ప్రసాద్, జిల్లా బీసీ సెల్ సాధికారిక సమితి కమిటీ సభ్యులు పెనకచర్ల ఎర్ర స్వామి, బ్రాహ్మణ పల్లె భాస్కర్, నాగేంద్ర, బాల నారా యణస్వామీ, నాగరాజు, కమ్మూరు నాగభూషణం, రమేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పూలకుంట నరేష్ మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నాలుగున్నరేళ్ళగా కల్తీ మద్యంపై లక్షల కోట్లు దోచుకుంటున్న జగన్‌రెడ్డి..

# చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై తప్పుడు కేసు పెట్టడం దుర్మార్గం!

- జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్
- జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి



**గుంటూరు (చైతన్యరథం):** నాలుగున్నర సంవత్సరాలుగా కల్తీ, నాసిరకమైన మద్యం అమ్మి లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడం హేయమని... చంద్రబాబు, కొల్లురవీంద్రపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి అధ్యక్షతన గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయం ఎదుట బీసీ విభాగం నాయకులు మరియు మహిళా విభాగం నాయకులు జగన్ రెడ్డి బొమ్మకు మద్యం బాటిళ్లతో దండ వేసి నాసిరకం మద్యంతో మధ్యాభిషేకం చేసి, జగన్ రెడ్డి బొమ్మను చెప్పులతో కొట్టి నిరసన వ్యక్తం చేసారు..

**గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ..**

రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్ మెంట్ లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు... జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ.. ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగళ్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారు.

చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే.. కక్ష పూరితంగా మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారు. చంద్రబాబు నాయుడుకి బెయిల్ వస్తుందనే భయంతో తాము దోచుకుంటున్న మద్యం కుంభకోణాన్ని చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేశారు. అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారు. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడు. రాష్ట్రంలోని మద్యం అమ్మకాలు, తయారీ, సరఫరా, డిస్టిలరీస్ పై జగన్ రెడ్డి సీబీఐ విచారణ కోరగలడా అని ప్రశ్నించాడు.. జగన్ అధికారంలోకి రాగానే, తన మద్యం దోపిడీకి పనికొస్తాడని ఏరికోరి వాసుదేవరెడ్డిని తెలంగాణ నుండి ఏపీకి రప్పించి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా, డిస్టిలరీస్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాడు. కల్తీ మద్యం అమ్ముతూ దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడు. 30వేల మంది బలైపోయారు. జగన్ తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం రాకపోయినా, తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రం వేలకోట్లు చేరాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ వస్తుందని తెలిసే... జగన్ తాను అడమన్నట్టు, అదే వాసుదేవరెడ్డి ద్వారా మద్యం కేసు పెట్టించాడు.

రాష్ట్రంలో జరుగుతున్న మద్యం మాఫియా వెనకున్న పాత్రధారితోనే తప్పుడు ఆరోపణలు చేయించి, చంద్రబాబుపై కేసు పెట్టించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అమలుచేసిన మద్యం పాలసీలో వినియోగదారుడు తనకు నచ్చిన మద్యం కొనుక్కునే అవకాశం ఉండేది. ఆ మద్యం కూడా తక్కువధరకు లభించేది. కానీ నేడు జగన్ రెడ్డి పాలనలో నచ్చిన బ్రాండ్ దొరకదు. జగన్ అమ్మించే కల్తీ మద్యం తప్ప రాష్ట్రంలో మరే బ్రాండ్ల మద్యం దొరకడంలేదు. నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి.. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటు..జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నాం.

**గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి మాట్లాడుతూ..**

అధికారంలోకి వస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తా. ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తానని ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ఊరూరా తిరిగి హామీలిచ్చాడు.

మద్య నిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని కూడా ప్రమాణం చేశాడు. అధికారంలోకి రాగానే కల్తీ మద్యం బ్రాండ్లను పరిచయం చేసి దోపిడీకి తెరలేపాడు.రాష్ట్రంలోని డిస్టిలరీలన్నింటినీ చేజేతుల్లో పెట్టుకుని కల్తీ మద్యం తయారీ చేస్తూ, వాటినే తాగాలంటూ ప్రజల నెత్తిన రుద్దుతూ వేల కోట్లు వెనకేసుకున్నాడు. గతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్లను, రెట్టింపు రేట్లకు అమ్ముతూ ప్రజల జేబులు గుల్ల చేశాడు. నాలుగేళ్లలో దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యాడు. 30వేల మంది ప్రాణాలు తీసి మహిళల మాంగళ్యాలు తెంచాడు. ఇలాంటి జగన్ రెడ్డి చంద్రబాబు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం తన పైశాచికత్వానికి నిదర్శనం... వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోకపోతే రానున్న రోజుల్లో ఈ రాష్ట్రము నుండి తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు..

## దొంగే దొంగ అన్నట్లుగా మద్యం పాలసీపై

# చంద్రబాబు, కొల్లు రవీంద్రపై అక్రమ కేసులా..

- కేసులు, తప్పుడు నిందలు వేయడం తప్పా.. జగన్ సాధించింది ఏమీ లేదు
- ఓటమి భయంతోనే చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై అక్రమ కేసులు
- టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్




కడప(చైతన్యరథం): అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని ప్రగల్భాలు పలికి...అధికారంలోకి రాగానే నిషేధం గాలికొదిలి.. జగన్ అనుచరులే కల్తీ మద్యం తయారీ, అమ్మకాలు సాగిస్తున్నారని...జగన్‌పాలనలో మద్యం పాలసీ, మద్యం రకాలతో ప్రజలు అనా రోగ్యం, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ మండిపడ్డారు. యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో కడపలోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి , అక్రమ కేసులపై నిరసన తెలిపి...అనంతరం యాటగిరి రాంప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాగ్రహంతో రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి దొంగే దొంగ అన్న చందంగా చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై మద్యం అక్రమ కేసులు బనాయించారని...అక్రమ మద్యం పాలసీ నిజమైతే నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం ఏమి చేస్తున్నదని ప్రశ్నించారు.

స్కిల్ కేసుతో పాటు చంద్రబాబుపై మోపిన అన్ని కేసులు మాఫీ కానున్నాయని తెలిసి కొత్తగా మద్యం కేసు బనాయించిన సంగతి ప్రజలందరికీ తెలుసునన్నారు. ప్రస్తుత అధికారులు ఫిర్యాదు చేయడం సిఐడి కేసు నమోదు చేయడం జగన్ సర్కార్ లో అనవాయితీగా మారిందన్నారు...

అందులో భాగంగా మాజీ మంత్రి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్రపై చంద్రబాబుతో కలిపి అక్రమ మద్యం కేసు నమోదు చేశారని ఆరోపించారు. కోర్టులో ఏ కేసు నిలబడదని అధికారులు జైలుకెళ్లడం తథ్యమని ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని న్యాయస్థానాలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. చంద్రబాబు , కొల్లు రవీంద్ర ఇతర నేతలు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జనార్దన్ రావు, భరత్ కుమార్, సుబ్బరాయుడు, ఆవుల వెంకటేష్, గడ్డం శీను, రాయుడు, వర్ది బోయిన రాము, తదితులున్నారు.

# ఘనంగా ఎర్రం నాయుడి వర్ధంతి

- తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): మహా నాయకుడు కింజరపు ఎర్రం నాయుడు 11 వర్ధంతి పురస్కరించుకొని గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఘనంగా నివాళులర్పించారు. నీలామహల్ రోడ్డు లోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. టీడీపీ నాయకులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. ప్రజలకు పరిచయం అవసరం లేని వ్యక్తి కింజరపు ఎర్రం నాయుడని, వెనకబడిన ప్రాంతంలో జన్మించినప్పటికీ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ఎర్రన్న కుటుంబం మొత్తం ప్రజా సేవలో మమేకం అయ్యింది. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఎర్రం నాయుడు, అయన కుటుంబం పాటుపడింది. రాష్ట్ర రాజకీయాల్లోనే మహోన్నత వ్యక్తిగా ఆయన వెలుగొందారు. అటువంటి మహా నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం. కానీ ఆయన ఆశయాల సాధన కోసం మేమంతా కలిసికట్టుగా పని చేస్తామని..ఎర్రం నాయుడు వర్ధంతిని పురస్కరించుకొని వెనిగండ్ల రాము చేతుల మీదుగాపెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మందపాలెం గ్రామంలో 'బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం



- పాల్గొన్న పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా

మొవ్వ (చైతన్యరథం): మొవ్వ మండలం కాజ శివారు మందపాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరావు , మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర ,మండల పార్టీ కార్యదర్శి వీరంకి తులసిదాసు , సీనియర్ నాయకులు తాత నారాయణరావు, క్లస్టర్ హెడ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, యూనిట్ హెడ్ మురాల కిషోర్,యార్లగడ్డ చందు,దేవినేని రమేష్,రాయవరపు అరుణ్ కుమార్, కారుమూరి పుష్పనాదం, కొక్కిలిగడ్డ సుబ్బారావు, నడకుదురు మురారి, రాయవరపు అంజనేయులు ,కొప్పుల బాలసుందరం, పెటేటి నవీన్ రెడ్డి, జువ్వనపూడి శ్యామ్,కొక్కిలిగడ్డ అజయ్, కొల్లిగడ్డ శ్రీను , మట్టా పెత్రు , బేతపూడి ఈనేశ్వర రావు , రాయవరపు చంద్రమౌళి , కొక్కిలిగడ్డ మారయ్య,శీలం శేఖర్, కారుమూరి ప్రవీణ్ , కాట్రగడ్డ శ్రీను గారు,శీలం బాబురావు, భోగది నాగేశ్వరావు ,మేక చంటి,మేక గోపాలకృష్ణ,బీసీ నాయకులు మురారి నాగరాజు,అప్పారావు, శివ,చందు యూత్, నియోజకవర్గ తెలుగు మహిళ కాకాని సుధారాణి,తాత దుర్గారావు, మండల నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి

- ఇప్పటికే జగన్ పాలనతో రాష్ట్రం అధోగతి పాలైంది
- టీడీపీ తీసుకొచ్చే ప్రతి పథకాన్ని లబ్ధిదారునికి చేరుస్తాం
- నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా సమస్యలు కనిపిస్తున్నాయి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేసి ఏంటి ప్రయోజనం
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



**ధర్మవరం(చైతన్యరథం) :** జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన బత్తలపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. బత్తలపల్లిలోని మైనారిటీ కాలనీ, కురుబ కాలనీ, పాత ఊరు, బోయ వీధి తదితర కాలనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. అందులో ఉన్న ప్రతి పథకం గురించి వివరిస్తూ ఎంత లబ్ధి జరుగుతుందన్నది కూడా వారికి తెలియజేశారు. ఒక కుటుంబంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు.. వారికి ఐదేళ్లలో ఎంత లబ్ధి చేకూరుతుందన్నది లెక్కలతో సహా వివరించే ప్రయత్నం చేశారు. శ్రీరామ్ ఎక్కడికి వెళ్లినా అక్కడ ప్రజలు సమస్యలు చెప్పడం ప్రారంభించారు ముఖ్యంగా డ్రైనేజీ సమస్య గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు అలాగే ఇళ్లు కూడా మంజూరు కాలేదని చాలా చోట్ల వివిధ కారణాలతో తమకు ఇల్లు ఇవ్వడం లేదని ప్రజలు అన్నారు. సమస్యలపై శ్రీరామ్ స్పందిస్తూ ధర్మవరం నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని.. ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రతిరోజు గుడ్ మార్నింగ్ చేస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. కనీసం డ్రైనేజీ సమస్యలు కూడా పట్టించుకునే వారు లేరని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్నా కూడా ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ అంటూ గొప్పలు చెప్పుకునే నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎక్కడికి వెళ్లినా అనూహ్యమైన స్పందన వస్తోందని . ముఖ్యంగా ఈ పాలనపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందని శ్రీరామ్ అన్నారు. పథకాల విషయంలో చాలా మందిలో అసంతృప్తి ఉందని.. గతంలో ఇచ్చిన హామీ ఒకటి ప్రస్తుతం అమలవుతున్నది మరొకటి అన్న అభిప్రాయం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఇంటికి ఎంత లబ్ధి జరుగుతుందని ఇప్పుడే వివరిస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు జనంలోకి బాగా వెళుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని శ్రీరామ్ అన్నారు. 73 ఏళ్ల వయసులో ఆయనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న అభిప్రాయం అన్ని చోట్లా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు వచ్చిన తర్వాత అన్ని ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారని.. ఆయనను ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని శ్రీరామ్ అన్నారు.

## అధినేత చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత

- హైదరాబాదులోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పరిటాల సునీత
- మీ ఆరోగ్యం ఎలా ఉంది సార్ అంటూ పరిటాల సునీత పరామర్శ

**రాప్తాడు (చైతన్యరథం):** రాజమండ్రి జైలు నుంచి బెయిల్ పై వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబును మాజీ మంత్రి పరిటాల సునీత కలిశారు. హైదరాబాదులోని చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆమె అధినేతను కలిశారు. మీ ఆరోగ్యం ఎలా ఉంది సార్ అంటూ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆప్యాయంగా పలకరిస్తూ బాగానే ఉన్నానంటూ సమాధానం ఇచ్చారు. అలాగే పరిటాల సునీతను కూడా క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబుని కలసిన వారిలో పరిటాల సునీతతో పాటు యనమల రామకృష్ణుడు, బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.



## బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు !



- కోవెలమూడి రవీంద్ర(నానీ)

**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** వైసీపీ పాలకుల ధన, స్వార్థ రాజకీయాల మూలంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని, తిరిగి నవ్యఆంధ్రను అభివృద్ధిలో పరుగులు పెట్టించి, రెట్టించిన సంక్షేమ పథకాలను ఇచ్చే సత్తా చంద్రబాబుకు ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు.బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్ లో పి.యస్ నగర్ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతికుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో వారికి వివరించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... చంద్రబాబు నిన్న బెయిల్ మీద బయటకు వస్తే తమ నాయకుడిని చూడాలన్న తపనతో లక్షలాది మంది ప్రజలు అర్ధరాత్రి వేళ కూడా ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైసీపీ కుట్రలను 53రోజుల పాటు ఎండగట్టి చంద్రబాబు కు అండగా నిలిచారన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో సుప్రీం కోర్ట్ తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మర్రిపాటి శ్రీనివాస్ , మైనం లక్ష్మి నారాయణ,కసుకుర్తి హనుమంతరావు, మద్దిరాల మ్యాని,మన్నవ సుబ్బారావు,తాళ్ల వెంకటేష్ యాదవ్, రావెళ్ల వెంకటయ్య, మునగా అయ్యప్ప,మట్టు లక్ష్మయ్య, రామినేని రాజేశ్వరావు, ఆర్లయ్య, సుధీర్, దాసరి జ్యోతి, సుఖవాసి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన అంతానికి రోజులు దగ్గర పడ్డాయని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో "బాబుతో నేను" కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలసి క్లస్టర్ 7లో యూనిట్ 31లో పర్యటించారు.

## మద్యంలో దోచుకుంటూ చంద్రబాబు, కొల్లు రవీంద్రపై అక్రమ కేసులా..

- అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించింది ఏమి లేదు
- కల్తీ మద్యంతో జగన్ రెడ్డి 30వేల మంది ప్రాణాలు తీసీ మహిళల మాంగళ్యాలు తెంచాడు
- దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణం జగన్



**మంగళగిరి (చైతన్యరథం) :** నాలుగున్నరెళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి.. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ధ్వజమెత్తారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడని ఆరోపించారు. రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. చంద్రబాబును జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగళ్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారన్నారు. చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టడంతో జగన్ దిగజారుడుతనం తేటతెల్లమైందన్నారు.

జీవోలిచ్చిన అజేయ కల్లం రెడ్డిని జగన్ రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ, జగన్ మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తు న్నారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల పాలనలో తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఏ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా, కేవలం ఆరోపణలతో కాలం నెట్టుకొస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమి లేదన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారని విమర్శించారు. ప్రజాగ్రహంతో రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి దొంగే దొంగ అన్న చందంగా టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. మద్య నిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన ప్రమాణం ఏమైందని నిలదీశారు. గతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్లను, రెట్టింపు రేట్లకు అమ్ముతూ దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యా డన్నారు. 30వేల మంది ప్రాణాలు తీసీ మహిళల మాంగళ్యాలు తెంచాడన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షు లు తోట పార్థసారథి, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు మున్నంగి శివ శేషగిరిరావు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి దావులూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ ఘూదాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను భయపెట్టి ఎన్నికల్లో గెలవడం సాధ్యంకాదు జగన్‌రెడ్డి

- తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు

**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** అక్రమ కేసులతో బీసీలను భయపెట్టి ఎన్నికల్లో గెలవాలంటే సాధ్యమయ్యే పని కాదని జగన్ ప్రభుత్వం పై తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు మండిపడ్డారు. రాజమహేంద్రవరం నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, మాట్లాడుతూ.. మద్యం పేరుతో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మరో అక్రమ కేసు బనాయించేందుకు కుట్రలు పన్నుతున్నారంటూ జగన్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి కొల్లు రవీంద్రను టార్గెట్ చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీసీలు అంతా ఏకమై జగన్ ప్రభుత్వాన్ని సాగనంపుతారన్నారు.



ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర పార్లమెంట్ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, టిఎన్టియుసి నాయకులు జోగినాయుడు, మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ, 42 వార్డు టిడిపి ఇంచార్జ్ మల్లా వెంకట్రాజు, నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి , మొండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై పెట్టిన

# అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్

- నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట (చైతన్యరథం) : స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్, అంగళ్ళు ఘటనలకు సంబంధించి చంద్రబాబు పై అక్రమంగా పెట్టిన కేసులన్నీ వెంటనే ఎత్తివేయాలని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి డిమాండ్ చేశారు. లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట గ్రామంలో ఆమె తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కుట్రతో, కక్ష సాధింపుతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించి తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపాడని విమర్శించారు.

ఆ కేసుని నిరూపించలేక ఇటు ప్రజల్లో, అటు న్యాయస్థానంలో తీవ్రంగా అవమానపడి, ఆ కేసు లో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై బయటకు వస్తారని ముందే పసిగట్టి, టీడీపీ అధినేత బాబుపై మూడు రోజుల క్రితం హడావిడిగా గత ప్రభుత్వ హయాంలో మద్యం కంపెనీలకు అనుమతులలో అక్రమాలంటూ మరో తప్పుడు కేసు నమోదు చేశాడని ఆమె దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో దశల వారీగా మద్యనిషేధం చెప్పదతామని చెప్పి రాష్ట్ర ప్రజలను నమ్మించి, అధికారం చేపట్టి గత నాల్గున్నరేళ్లుగా రాష్ట్రంలో అనేక మద్యం దుకాణాలు ద్వారా నాసిరకం మద్యాన్ని తయారు చేస్తూ, ఎటువంటి ఆన్లైన్ పేమెంట్లు లేకుండా నేరుగా మద్యం దుకాణాలు ద్వారా విక్రయయిస్తూ కొన్ని వేల కోట్లు జగన్మోహన్ రెడ్డి దోచుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ఈ నాసిరకం మద్యానికి అలవాటు పడిన నిరుద్యోగ యువత నేడు రాష్ట్రంలో కొన్ని వేలమంది యువత మరియు ప్రజలు అనారోగ్యానికి గురి కాగా, మరి కొన్ని వందల మంది ప్రజలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీమద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మిస్తూ, వైసీపీ నాయకులు, మంత్రులతో మద్యం వ్యాపారాలు చేయిస్తూ, మహిళల మానప్రాణాలను తన మద్యం మాఫియాకు బలిచేస్తున్న జగమ్మోహన్ రెడ్డి సిగ్గులేకుండా చంద్రబాబుపై మద్యం కేసు పెట్టించాడని ఆమె మండిపడ్డారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), విశాఖ టీడీపీ పార్లమెంటరీ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చినరాము, క్లస్టర్ ఇంఛార్జ్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుమహిళా కార్యనిర్వాహక కార్యదర్శి , రామయ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, క్లస్టర్ ఇంఛార్జ్, వీరభద్రపురం గ్రామ మాజీ సర్పంచ్ పొట్నూరు వేంకట రత్నాజీ, యూనిట్ ఇంఛార్జ్‌లు బోజంకి మహేశ్వరరావు, అక్కిరెడ్డి వేంకటరమణ, సింగరాయి గ్రామ మాజీ సర్పంచ్ నిరుజోగి అమ్మతల్లి నాయుడు, దామలా దేవి అగ్రహారం చిటికిరెడ్డి అవతారం, బొద్దాం కోట్ని బంగారు నాయుడు, జనపురెడ్డి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు భవిష్యత్తులో వైసీపీ తగిన మూల్యం చెల్లిస్తుంది

- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం (చైతన్యరథం): పట్టణంలోని 34 వ వార్డులో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ "భవిష్యత్తుకు గ్యారంటీ" బాండ్లను ప్రతి కుటుంబా నికి అందించారు. ఈ సందర్భంగా మహిళలు ఎదురేగి హారతులతో స్వాగతం పలికారు.

మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళుతున్నప్పుడు పెద్దాయన చంద్రబాబు నాయుడు అరెస్టు దారుణం, అన్యాయం అక్రమం అని మహిళలు సైతం వ్యాఖ్యానిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ తగిన మూల్యం చెల్లిస్తుందని ఇక వైసీపీ పని అయిపోయినట్లేనని తెలిపారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంతో భవిష్యత్తులో ప్రజలకు అందించబోయే సంక్షేమ ఫలాలను వివరిస్తున్నామని భారీ ఎత్తున స్పందన వస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగ మింగిన జగన్

- జెడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజు ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): నాలు గున్నరెళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి.. మద్యం టెండర్లలో చంద్ర బాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటని జెడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజు ధ్వజమెత్తారు. ఆయన గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నాలుగున్నరెళ్ళలో కల్తీ మద్యం అమ్మకాలతో లక్ష కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడన్నారు. రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్‌లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగు రోడ్డు, అంగల్లు ఘటనలపైనా కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారన్నారు. చంద్రబాబుకు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టడంతో జగన్ దిగజారుడుతనం తేటతెల్లమైందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే తిరిగి మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల పాలనలో తప్పుడు కేసులు పెట్టడం తప్ప. ఏ కేసులో కూడా ఆధారాలు బయట పెట్టకుండా, కేవలం ఆరోపణలతో కాలం నెట్టుకొస్తున్నారని ధ్వజమెత్తారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారని విమర్శించారు. మద్య నిషేధం చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన ప్రమాణం ఏమైందని నిలదీశారు. జగన్ పాలనలోగతంలో ఎన్నడూ చూడని మద్యం బ్రాండ్లను, రెట్టింపు రేట్లకు అమ్ముతూ దాదాపు 40లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యాదన్నారు. 30వేల మంది ప్రాణాలు తీసే మహిళల మాంగళ్యాలు తెంచాదన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో బొరగం



పోలవరం (చైతన్యరథం): కుక్కునూరు గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లారు నియోజవర్గ కన్వీన ర్ బొరగం శ్రీనివాసులు మాట్లా డుతూ.. టీడీపీ అధికారం లోకి రాగానే తెలుగుదేశం అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తామని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఏడాదికి 15000 రూపాయలు తమ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితమని, ఆర్టీసీ బస్సుల్లో జిల్లాలో మహిళలు జిల్లా ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణించవచ్చని,ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీరు సరఫరా, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యో గికి నెలకి 3,000 అందిస్తామని, బీసీ రక్షణ చట్టం తెచ్చి ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## కోటంరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిన గుంజి రవి మిత్రబృందం



నెల్లూరు (చైతన్యరథం): రూరల్ నియోజకవర్గం, సౌత్ మోపూరు గ్రామానికి చెందిన గుంజి రవి వారి మిత్ర బృందం.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాల యంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో నేను రెండుసార్లు ఎమ్మెల్యే గా పోటీచేసినప్పుడు నా గెలుపు కోసం గుంజి రవి చురుకుగా పనిచేసారు. గుంజి రవి నిండు మనసుతో తెలుగుదేశం పార్టీలో చేరినదానికి సాదరంగా స్వాగతం పలుకుతున్నానన్నారు. స్థానిక శాసనసభ్యుడిగా ఈ కష్టకాలంలో నాకు అండగా ఉండేందుకు ముందుకు వస్తున్న ప్రతి కార్యకర్తని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం, జనసేన కూటమి ఘనవిజయం ఖాయం. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టీడీపీ నాయకులు రాపూరు శేఖర్, తెలుగుదేశం పార్టీ సౌత్ మోపూరు గ్రామ అధ్యక్షులు తుళ్లూరు రామయ్య, అలకుంట శీను, రాపూరు కాళయ్య, భాగం శ్రీనివాసులు, చల్లా లక్ష్మయ్య, గుంజి సునీల్, అలకుంట మోహన్, అచ్చి రోహిత్, చల్లా చిన్నయ్య, గుంజి విజయ్, బండి వేణు, మల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై మద్యం కేసు పెట్టడం హాస్యాస్పదం..

- టీడీపీ బీసీ సెల్ అనంతపురం జిల్లా విభాగం

అనంతపురం (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు, కొల్లు రవీంద్రలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మద్యం కేసును నమోదు చేయడంపై హాస్యాస్పదంగా ఉన్నదని గురువారం స్థానిక అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ విభాగం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు, జిల్లా అధ్యక్షులు అవుల కృష్ణయ్య ,ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు,బీసీ సాధికారిక రాష్ట్ర కోఆర్డినేటర్ షేక్షావలి, గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు అవుతున్నదని తెలిసి, మద్యం కేసులో ఇరికించాలని అక్రమంగా మరో కేసును పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో పిచ్చిపిచ్చి బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ, ప్రజల ప్రాణాలు, సొమ్మును కొల్లగొట్టుతూ చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై మద్యం కేసును పెట్టడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. ఇటువంటి అక్రమ కేసులకు బెదిరేది లేదని, న్యాయస్థానంలో న్యాయం



తప్పకుండా గెలుస్తుందని తెలిపారు. మద్యపాన నిషేధమని హామీ ఇచ్చి, నేడు నాలుగున్నర సంవత్సరాల కాలం పాలన పూర్తి అయినప్పటికీ, మద్యం ఏరులై పారుతున్నదని ఎద్దేవా చేశారు.ఇలాంటి తప్పుడు కేసులు లక్ష పెట్టుకున్న మాకేం నష్టం లేదని, ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు.

అక్రమ కేసులు పెట్టి న్యాయవాదులకు వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం దుర్మార్గమని తెలిపారు. చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై అక్రమ కేసును పెట్టడాన్ని టీడీపీ బీసీ సెల్ అనంతపురం జిల్లా విభాగం ఖండిస్తున్నదని హెచ్చరించారు.

# కాంగ్రెస్‌పై నితీష్‌కుమార్ విమర్శలు

పాట్నా: కాంగ్రెస్ పార్టీ 2024లో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధత కావట్లేదని బీహార్ సీఎం నితీష్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ త్వరలో జరగనున్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టిందని.. దీంతో మొత్తంగా లోక్ సభ ఎన్నికలను విడిచిపెట్టిందని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ వ్యవహారంతో ఇండియా కూటమి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలంతా తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మిజోరంలలో జరగనున్న శాసన సభ ఎన్నికలపై దృష్టి సారించిన నేపథ్యంలో నితీష్ ఈ వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశం అయింది. ఎన్డీఏ కూటమి నుంచి బయటకి వచ్చాక ఇండియా కూటమితో నితీష్ జత కట్టారు. పట్నాలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ర్యాలీని ఉద్దేశించి నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేము సీపీఐ నేతలతో మాట్లాడుతున్నాం. ఇండియా కూటమిలో వారిని కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నాం. కానీ వారితో చర్చలు ఫలప్రదంగా లేవు. కాంగ్రెస్ మాత్రం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఎక్కువ ఆసక్తి చూపుతోంది. కూటమిలో కాంగ్రెస్ ది ప్రధాన పాత్ర. పార్టీల మధ్య మనస్పర్థలు వస్తే పరిష్కరించాల్సిన కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టింది" అని అన్నారు. ఇండియా కూటమి నేతల చివరి సమావేశం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 మధ్య కాలంలో ముంబయిలో జరిగింది. తరువాతి మీటింగ్లు జరగాల్సి ఉన్నా కాంగ్రెస్ ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదు. మధ్యప్రదేశ్ లో మీటింగ్ జరిగే ఛాన్స్ ఉంటుందని చెప్పినా ఇప్పటికీ స్పందన లేదు. ఇండియా కూటమి



బలోపేతం కోసం నితీష్ ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితర నేతలతో చర్చలు జరిపారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ఇవి జరిగాయి. ఇండియా కూటమి తొలి సమావేశం జూన్ లో పట్నాలో జరిగింది. ఢిల్లీలో తీసుకువచ్చిన ఆర్డినెన్స్ ని కాంగ్రెస్ వ్యతిరేకించకపోవడంతో ఆప్ సమావేశానికి దూరంగా ఉంది. అప్పుడు నితీష్ రెండు పార్టీల మధ్య సమస్యను పరిష్కరించారు. మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్ల పంపకంపై కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలకు మధ్య ఏర్పడిన వివాదం ఇండియా కూటమిలో మరో సారి లుకలుకలు బయటపెట్టింది. ఈ క్రైంలో కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికలపై దృష్టి సారిస్తే మంచిదని నితీష్ వాదన. ఈ కామెంట్స్ పై కాంగ్రెస్ ఇంకా స్పందించలేదు.

## ప్రశ్నకు డబ్బు వ్యవహారంలో ఎథిక్స్ కమిటీ ముందుకు మహువా మొయిత్రీ

**- ప్రశ్నల తీరుపై ఆగ్రహం, వాకౌట్**



న్యూఢిల్లీ: ప్రశ్నకు డబ్బు వ్యవహారంలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గురువారం పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ముందు హాజరయ్యారు. డబ్బులు తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారని, తన పార్లమెంటరీ లాగిన్ వివరాలను వ్యాపారవేత్త దర్శన్ హిరానందానితో మొయిత్రా పంచుకున్నారని బీజేపీ నేత నిషికాంత్ దూబే ఆరోపణలు చేయగా.. వాటిని తీవ్రంగా తీసుకున్న ఎథిక్స్ కమిటీ ఆమెకు సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆమె కమిటీ ముందుకొచ్చారు. ఈ సందర్భంగా.. ఈ వివాదం తెరలేపడం గల కారణాన్ని కమిటీకి వెల్లడించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాగా ఎథిక్స్ కమిటీ క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా అడిగిన వ్యక్తిగత ప్రశ్నలపై మహువా ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమాధానం చెప్పకుండానే విచారణను బహిష్కరించి బయటకు వచ్చేశారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "వ్యక్తిగత సంబంధం'లో నెలకొన్న అపార్థాల కారణంగానే ఈ 'క్యాష్ ఫర్ క్వెరీ' వివాదం చెలరేగిందని మొయిత్రా చెప్పినట్టు తెలిసింది. తన మాజీ ప్రియుడైన సుప్రీంకోర్టు న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్‌ను తాను బహిష్కరించానని కూడా ఆమె తెలిపింది. తాను డబ్బులు తీసుకొని ప్రశ్నలు అడిగానన్న ఆరోపణల్ని మొయిత్రా తోసిపుచ్చింది. కానీ.. హీరానందానీకి తన పార్లమెంటరీ లాగిన్ ఐడీని ఇచ్చినట్లు మొయిత్రా అంగీకరించింది. అయితే.. పార్లమెంట్ అడిగిన ప్రశ్నలు మాత్రం తనవేనని పేర్కొంది. ఈ విచారణ సందర్భంగా.. ఎథిక్స్ కమిటీలోని ప్రతిపక్ష ఎంపీలు మొయిత్రాకు మద్దతుగా నిలిచినట్లు తెలిసింది. ప్రశ్నలను పోస్ట్ చేయడానికి మాత్రమే లాగిన్ ఐడీ ఉపయోగించబడిందని, ఇందులో జాతీయ భద్రత సమస్య లేదని ప్రతిపక్ష ఎంపీలు ఎత్తి చూపినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు.. ఎలాంటి సహాయం లేకుండానే ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నలు సంధిస్తారా? అని ఒక ప్రతిపక్ష ఎంపీ ప్రశ్నించారని సమాచారం. కాగా.. కేంద్ర, ఐటీ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల నుంచి అందించిన నివేదికలు, డాక్యుమెంట్ల ఆధారంగా ఎథిక్స్ కమిటీ ఆమెకు సమన్లు జారీ చేసింది. వాటి ఆధారంగానే ఆమెకు ప్రశ్నలు సంధిస్తోంది. ఇదిలావుండగా.. జై అనంత్ సీబీఐకి ఫిర్యాదు చేసిన తర్వాత మొయిత్రాపై నిషికాంత్ దూబే 'ప్రశ్నకు డబ్బు' ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీని లక్ష్యం చేసుకొని అదానీపై ప్రశ్నలు సంధించేందుకు హిరానందాని నుంచి డబ్బులు తీసుకున్నారని, అతనికి తన పార్లమెంటరీ లాగిన్ వివరాలూ ఇచ్చారని, దీనిపై దర్యాప్తు చేయాలని చెప్పారు. ఇది నిజమేనని అంగీకరిస్తూ హిరానందాని సంతకం చేసిన అఫిడవిట్ ఎథిక్స్ కమిటీకి చేరింది. తాను మొయిత్రాకు బహుమతులు ఇచ్చానని అందులో రాసుకొచ్చాడు.

## యూపీలో 65 సీట్లకు ఎస్‌పీ పోటీ, ఇండియా కూటమికి కేవలం 15 సీట్లే



లఖ్‌నవూ: వచ్చే ఏడాది జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాల్లో 65 స్థానాల్లో సమాజ్‌వాదీ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ వర్గాలు గురువారం తెలిపాయి. అభ్యర్థుల పేర్లు దాదాపు ఖరారయ్యాయని పార్టీ స్పష్టం చేసింది. మిగతా 15 స్థానాలు ఇండియా కూటమిలోని కాంగ్రెస్, తదితర పార్టీలకు విడిచిపెడుతున్నట్లు చెప్పడం చర్చనీయాంశమయ్యింది. మధ్యప్రదేశ్ ఎన్నిక ల్లో సమాజ్ వాదీ పార్టీకి కాంగ్రెస్ సీట్లు కేటాయించకపోవడంతో.. ఎస్పీ అధినేత ఆ పార్టీపై గుర్రుగా ఉన్నారు. ఆ రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలకుగానూ ఎస్పీ 6 సీట్లు కోరుతోంది. కానీ కాంగ్రెస్ ఎస్పీకి సీట్లు కేటాయించడానికి సుముఖంగా లేదు. దీంతో అఖిలేష్ బహిరంగగానే కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. అన్ని పార్టీలకు కలుపుకుపోతామని చెబుతున్న కాంగ్రెస్ మాట తప్పిందని ఆయన వాదన. ఆ పార్టీ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని.. ఇలా చేస్తుందని తెలిస్తే ఇండియా కూటమిలో చేరే వారిమే కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇండియా కూటమిలో ఒక్క సారిగా లుకలుకలు బయటపడ్డాయి. తాజాగా యూపీ సీట్ల విషయం ఎస్పీకి, ఇండియా కూటమికి మధ్య గ్యాప్ పెంచిందనే చెప్పుకోవచ్చు. ఏక పక్షంగా అభ్యర్థుల్ని ప్రకటించడం ఏంటని కాంగ్రెస్ ప్రశ్నిస్తున్నా.. మధ్య ప్రదేశ్ పరిణామాలను ఎస్పీ గుర్తు చేస్తోంది. అయితే కాంగ్రెస్ కంచుకోటలైన అమేథీ, రాయ్ బరేలీలో అభ్యర్థులను నిలబెట్టకూడదని ఎస్పీ నిర్ణయించింది. ఇండియా కూటమి నేతలు ఎస్పీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే బీజేపీతో ఒంటరి పోరాటానికి సిద్ధమని నేతలు చెబుతున్నారు. 2024లో ప్రధాని మోదీలాంటి బలమైన నేతను ఢీ కొట్టడానికి కూటమి కట్టిన ప్రతిపక్ష నేతలకు అంతర్గత కుమ్ములాటలు తల నొప్పి గా మారాయి. బీహార్ సీఎం నితీష్ కుమార్ మాట్లా డుతూ.. కాంగ్రెస్ పార్టీ 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టి.. లోక్ సభ ఎన్నికలను పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ఇండియా కూటమిలో వ్యవహారాలు బీజేపీకి ఉపయోగకరంగా మారు తాయని.. ఇప్పటికైనా కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికల్లో గెలిపే లక్ష్యం గా పని చేయాలని కోరారు. కాంగ్రెస్, ఎస్పీకి మధ్య జరుగు తున్న వివాదంలో ఆయన తాజా వ్యాఖ్యలు కూటమిలో చర్చనీయా ంశం అయ్యాయి. ఇవన్నీ చూస్తుంటే ఇండియా కూటమి పరిస్థితి ఆదిలోనే హంసపాదు అన్న చందంగా మారిందని పొలిటికల్ నిపుణులు కామెంట్స్ చేస్తున్నారు.

## కేరళ ముఖ్యమంత్రికి హత్యా బెదిరింపులు





తిరువనంతపురం : బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు హత్యా బెదిరింపులు వచ్చాయి. కేరళ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి.. కేరళ సీఎంని చంపేస్తామని చెప్పి, ఫోన్ కట్ చేసేశారు. దీంతో.. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఈ ఫోన్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు చేశారు? అనే కోణాల్లో దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగానే ఓ షాకింగ్ ట్విస్ట్ వెలుగు చూసింది. ఎర్నాకులంకు చెందిన 7వ తరగతి విద్యార్థి ఈ పనికి పాల్పడ్డాడని విచారణలో తేలింది. అయితే.. ఇది అనుకోకుండా వచ్చిన ఫోన్ కాల్, తమ అబ్బాయికి ఏమీ తెలియదని ఆ బాలుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఆ అబ్బాయే ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడా? అని మీడియా ప్రశ్నించగా.. దీనిపై తాము అన్ని కోణాల్లోనూ సమగ్ర విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. సీఎంని చంపుతామంటూ బెదిరింపులకు ఉపయోగించిన ఫోన్ నంబర్‌పై కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్‌లు 118(బి), 120(ఓ) కింద మ్యూజియం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆ ఏడో తరగతి అబ్బాయే ఫోన్ చేశాడా? లేక తెరవెనుక ఎవరైనా ఉన్నారా? అనేది దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా.. ఈ మధ్య ఇలాంటి బెదిరింపులు ఎక్కువైపోయాయి. ముఖ్యంగా.. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్‌తో పాటు ఇతర ప్రముఖ తారలకు బెదిరింపులొస్తున్నాయి. ఇటీవల రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీకి కూడా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులొచ్చాయి. అది కూడా ఒకసారి కాదు.. నాలుగు రోజుల వ్యవధిలో మూడు సార్లు! తొలుత రూ.20 కోట్లు, తర్వాత రూ.200 కోట్లు, ఆపై రూ.400 కోట్లు ఇవ్వాలంటూ దుండగుడు తన డిమాండ్ పెంచుతూ పోయాడు. తాను అడిగినట్లు రూ.400 కోట్లు ఇవ్వకపోతే.. షూటర్లతో చంపేస్తానని అంబానీని హెచ్చరించాడు. దీనిపై కూడా దర్యాప్తు సాగుతోంది.

## ఈడీ విచారణకు హాజరుకాని కేజ్రీవాల్



న్యూఢిల్లీ: లిక్కర్ పాలసీ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎగ్గొట్టారు. మనీ ల్యాండరింగ్ కోణంపై ఆరా తీసేందుకు ఈడీ జారీ చేసిన సమన్లు చట్టవిరుద్ధమని, రాజకీయ ప్రేరేపితమని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఈడీకి ఆయన లేఖ రాశారు. బీజేపీ అభ్యర్థన మేరకే సమన్లు పంపినట్లు ఆరోపించారు. కీలకమైన 4 రాష్ట్రాల్లో ప్రచారం చేయకుండా తనను అడ్డుకునేందుకే సమన్లు జారీ చేశారని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆప్ అధిష్టానం ఈడీని కోరింది. కేజ్రీవాల్ నిర్ణయంపై ఈడీ వర్గాలు స్పందించాయి.

కేజ్రీవాల్ పంపిన లేఖను ఈడీ పరిశీలిస్తోందని, త్వరలో తాజా సమన్లు జారీ చేసే అవకాశాలున్నా యని తెలిపాయి. కాగా ఎలా వ్యవహరించాలనేదానిపై ఈడీ సీనియర్ అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈడీ సమన్లు రాజకీయ ప్రేరేపితమని, చట్టవిరుద్ధమంటూ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అధికారులు భావిస్తున్నట్టు అంతర్గత వర్గాల చెబుతున్నట్టు సమాచారం. కాగా కేజ్రీవాల్ మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్టు తెలుస్తోంది. కాగా నవంబర్ 2న ఉదయం 11 గంటల్లోగా ఈడీ ప్రధాన కార్యాలయానికి రావాలంటూ నోటీసుల్లో అధికారులు పేర్కొన్న విషయం తెలిసిందే.

## కర్ణాటకలో 'జికా వైరస్' కలకలం



బెంగళూరు: కర్ణాటకలో 'జికా వైరస్' కలకలం సృష్టిస్తోంది. చిక్కబళ్లాపుర్ జిల్లాలో కొత్త కేసు నమోదైంది. రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం... రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న వారిలో వంద మంది నుంచి శాంపిళ్లను సేకరించారు. వీటిని పరీక్షించగా ఒకరికి జికా పాజిటివ్ వచ్చింది. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నివాసప్రాంతం చిక్కబళ్లాపుర్ కావడంతో వైద్యవర్గాలు అప్రమత్తమయ్యాయి. ఆగస్టులోనే ఈ నమూనా పరీక్షలు నిర్వహించగా.. అక్టోబరులో వీటి ఫలితాయి వచ్చినట్టు సమాచారం. దీంతో చిక్కబళ్లాపుర్‌లోని దోమలను సేకరించి పరీక్షకు పంపగా... వాటిలో ఈ వైరస్ ఉన్నట్లు తేలింది. దీంతో వైద్యాధికారులు ప్రభావితప్రాంతాల్లో హెచ్చరిక జారీ చేశారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ముగ్గురి నమూనాలను పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపారు. గతేడాది కర్ణాటకలో తొలి జికా కేసు నమోదైంది. రాయచూర్ జిల్లాలో 5 ఏళ్ల చిన్నారికి జికా వైరస్ సోకినట్లు గుర్తించారు. జికా వైరస్‌కు ఏడెస్ దోమ వాహకంగా పనిచేస్తుంది. తొలిసారి ఈ వైరస్‌ను 1941లో ఆఫ్రికా ఖండంలో గుర్తించారు. జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కీళ్లనొప్పులు, కళ్లు ఎర్రగా మారడం, కండరాల నొప్పి దీని లక్షణాలు. మహిళలు గర్భధారణ సమయంలో ఈ వైరస్ బారిన పడితే శిశువులు కొన్ని అవలక్షణాలతో పుట్టే ప్రమాదముంది. అంతేకాకుండా, ఈ వైరస్ ద్వారా మరికొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నట్లు తేలింది.

# గాజాలోకి ప్రవేశించిన 61 మానవతా సహాయం ట్రక్కులు



గాజాలో తీవ్రమైన మానవతావాద సహాయం యొక్క అవశ్యకత ఉద్భవించినందున, భూభాగాల్లోని ప్రభుత్వ కార్యకలాపాల సమన్వయం (COGAT) గురువారం రఫా క్రాసింగ్ ద్వారా గాజాలోకి 61 ట్రక్కుల మానవతా సహాయాన్ని దాటినట్లు తెలిపింది. ఈజిప్ట్‌తో, టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ నివేదించింది. COGAT అనేది ఇజ్రాయెల్ ప్రభుత్వం, ఇజ్రాయెల్ రక్షణ దళాలు, అంతర్జాతీయ సంస్థలు, దౌత్యవేత్తలు, పాలస్తీనియన్ అథారిటీ మధ్య పౌర సమస్యలను సమన్వయం చేయడంలో నిమగ్నమై ఉన్న ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖలోని ఒక యూనిట్. ది టైమ్స్ అఫ్ ఇజ్రాయెల్ ప్రకారం, ట్రక్కులలో "ఆహారం, నీరు, వైద్య సామాగ్రి ఉన్నాయి" అని తెలిపింది. అంతేకాకుండా, అంతర్జాతీయ సంస్థలు, అనేక దేశాలు గాజా వాసులకు మానవతా సహాయం అందిస్తున్నాయి. అమెరికా కూడా రోజువారీ ట్రక్కుల సంఖ్యను 100కి పెంచాలని ఆశిస్తున్నట్లు నొక్కిచెప్పినట్లు ది టైమ్స్ అఫ్ ఇజ్రాయెల్ నివేదించింది.

యునైటెడ్ స్టేట్స్ వైస్ ప్రెసిడెంట్, కమలా హారిస్ బుధవారం యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాన మంత్రి రిషి సునక్‌తో సమావేశమయ్యారు, ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకునే హక్కుకు మద్దతు ఇవ్వడంతో పాటు గాజాలోకి మానవతా సహాయ ప్రవాహాన్ని పెంచాల్సిన తక్షణ అవసరాన్ని చర్చించారు. వైట్ హౌస్ ప్రకటన ప్రకారం, ఇటీవల, US ప్రెసిడెంట్ జో బిడెన్, ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసి గాజాలో గణనీయమైన త్వరణం మరియు పెరుగుదలకు కట్టుబడి ఉన్నారు, గురువారం నుండి, నిరంతరం గాజాలోకి ప్రవహిస్తున్నారు.

### ఇజ్రాయెల్ పాలస్తీనియన్లపై వైమానిక దాడుల్లో 195 మంది మృతి

ఉత్తర గాజా స్ట్రిప్‌లోని జబాలియా శరణార్థి శిబిరంపై రెండు రోజుల్లో ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 195 మంది పాలస్తీనియన్లు మరణించారని హమాస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వ మీడియా కార్యాలయం తెలిపింది.

జబాలియా శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో డజన్ల కొద్దీ మరణించినట్లు గాజా హమాస్ ఆధ్వర్యంలోని అంతర్గత మంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. శిథిలాల కింద



పలువురు చిక్కుకున్నట్లు భావిస్తున్నారు.ఈ దాడులల్లో పలు భవనాలు నేలకూలాయని నివాసితులు తెలిపారు.దాడులను ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతార్ ఖండించాయి. ఆసుపత్రులలో, చుట్టుపక్కల పౌరులపై విచక్షణారహితంగా దాడులగురించి హెచ్చరించింది. సౌదీ అరేబియా ఇజ్రాయెల్ ఆక్రమణ దళాలు పౌరులతో రద్దీగా ఉండే ప్రాంతాలను పదే పదే లక్ష్యంగా పెట్టుకోవడాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది.

ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) గాజాపై వైమానిక దాడిలో హమాస్ యొక్క యాంటీ-ట్యాంక్ క్షిపణి శ్రేణి కమాండర్ ముహమ్మద్ అసార్‌ను చంపినట్లు పేర్కొంది. అతను గాజా స్ట్రిప్ అంతటా హమాస్ యొక్క ట్యాంక్ వ్యతిరేక క్షిపణి యూనిట్లన్నింటికీ బాధ్యత వహిస్తాడు, సాధారణ సమయాల్లో యూనిట్లకు నాయకత్వం వహించి అత్యవసర పరిస్థితుల్లో వారి కార్యకలాపాలకు సహాయం చేశాడని మిలిటరీ పేర్కొంది.అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిగిన క్రూరమైన ఆకస్మిక దాడికి దర్శకత్వం వహించిన హమాస్ అగ్ర కమాండర్ ఇబ్రహీం బియారీని హతమార్చినట్లు గతంలో ఐడిఎఫ్ పేర్కొంది.

ఇలా ఉండగా బొలీవియా ప్రభుత్వం మంగళవారం ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది. గాజాలో ఇజ్రాయెల్ మానవత్వాన్ని మరిచి దాడులు చేస్తోందని ఆరోపించింది. చిలీ, కొలంబియా హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ సైనిక దాడిని నిరసిస్తూ ఇజ్రాయెల్‌లోని తమ రాయబారులను వెనక్కి పిలిచాయి.

### గాజాలో 20 ఏళ్ల భారత్ సంతతి సైనికుడు మృతి



గాజాలో జరిగిన పోరాటంలో మరణించిన 17 మంది ఇజ్రాయెల్ సైనికులలో 20 ఏళ్ల భారతీయ సంతతి సైనికుడు కూడా ఉన్నాడని నివసించిన దక్షిణ ఇజ్రాయెల్‌లోని పట్టణ మేయర్ వెల్లడించారు. మేయర్ బెన్నీ బిట్టన్ స్టాఫ్-సార్జంట్ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. హలేల్ సోలమన్, భారతీయ సంతతికి చెందిన వ్యక్తి."గాజాలో జరిగిన యుద్ధంలో డిమోనా కుమారుడు హాలెల్ సోలమన్ మరణించినట్లు మేము చాలా విచారం, బాధతో ప్రకటించాము" అని బిట్టన్ ఫేస్‌బుక్‌లో రాశారు.

హలేల్ తల్లిదండ్రులు రోనిత్, మొర్దెచాయ్, సోదరీమణులు: యాస్మిన్, హిలా, వరెడ్, షేక్డ్ యొక్క శోకంలో మేము పాలుపంచుకుంటాము. హాలెల్ సోలమన్ అల్పాని, అమియాసఫ్ పాఠశాలలో చదివాడు. అతను జిన్మాన్ డివిజన్ వరకు వెళ్లి హైస్కూల్‌లో చదివాడు. హిల్లెల్ ఒక యోధుడిగా ఉండాలని, గణనీయమైన సేవ చేయాలని కోరుకున్నాడు, గివాట్‌లో చేరాడు." ఇజ్రాయెల్ దళాలు.. హమాస్ టెర్రర్ గ్రూప్‌తో అనుబంధంగా ఉన్న డజన్ల కొద్దీ లక్ష్యాలపై దాడి చేయడంతో, ఇజ్రాయెల్ దళాలు ఎన్‌క్లేవ్‌లోకి వెళ్లడంతో మంగళవారం నుండి గాజాలో భూ దండయాత్రలో సైనికులు మరణించారని ఇజ్రాయెల్ మిలిటరీని ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ తెలిపింది.

## నిక్కీ హేలీ సొంత రాష్ట్రంలో ట్రంప్ ఆధిక్యం!



వచ్చే ఏడాది అమెరికాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున నామినేషన్‌కు పోటీ పడుతున్న భారతీయ అమెరికన్ నేత నిక్కీ హేలీ సొంతరాష్ట్రమైన దక్షిణ కరోలినాలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందంజలో ఉన్నారు! సీఎన్ఎన్ తాజాగా నిర్వహించిన సర్వేలో 53% మంది తాము ట్రంప్‌నకు మద్దతిస్తున్నట్లు చెప్పారు. 22% మంది మాత్రం హేలీకి .. మరో భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామికి ఒక్కశాతం మందే మద్దతుగా నిలిచారు.

ప్రైమరీల ఎన్నికలు ముందుగా జరిగే రాష్ట్రాల్లో దక్షిణ కరోలినా కూడా ఉంది. అయితే ప్రస్తుత మద్దతుదారులు తాము తిరిగి ట్రంప్‌నకే మద్దతు ఇస్తామని 82% మంది చెప్పారు. హేలీ విషయంలో 42% మంది, డిశాంటిస్‌కు 38% మంది ఈ రీతిలో స్పందించినట్లు సీఎన్ఎన్ సర్వేలో తేలింది. అమెరికా మొత్తంమీద ఎవరికి ఎంత మద్దతు ఉందనే విషయంలో 'రియల్ క్లియర్ పాలిటిక్స్' అంచనాలు వేయగా.. రిపబ్లికన్లలో 59% మంది ట్రంప్ పక్షాన.. డిశాంటిస్ (12.6%), హేలీ (8.3%), రామస్వామి (4.6) ఉన్నట్లు తేలింది.

### షార్జాలో అగ్నిప్రమాదం.. తండ్రి, కూతురు మృతి

షార్జాలో మంగళవారం ఉదయం జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఎమిరాటీ వ్యక్తి, అతని కుమార్తె మరణించినట్లు అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 12 ఏళ్ల బాలిక, ఆమె తండ్రి కాలిన గాయాలతో తీవ్రంగా గాయపడి మరణించారు. షార్జా సివిల్ డిఫెన్స్ అథారిటీ ఉదయం 4.27 గంటలకు షార్జాలోని అల్ సుయోహ్ 16 పరిసర ప్రాంతంలోని ఒక ఇంట్లో అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం అందింది. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్లు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నాయి. ఎమిరాటీ వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడికి చేరుకోగానే మరణించినట్లు ప్రకటించారు. షార్జా సివిల్ డిఫెన్స్ అథారిటీ నివాసితులు అందరూ జాగ్రత్తగా ఉండాలని, అగ్ని భద్రతా నియమాలను పాటించాలని పిలుపునిచ్చారు.

## పాకిస్తాన్‌కు తాలిబన్ల హెచ్చరిక

**అఫ్ఘన్ వలసదారుల బహిష్కరణపై ఆగ్రహం**



కాబూల్: 17 లక్షల విదేశీ పౌరులను, ప్రధానంగా ఆఫ్ఘన్‌లను బహిష్కరించాలని పాకిస్తాన్ తన నిర్ణయాన్ని ప్రకటించగానే, తాలిబాన్ ఆ నిర్ణయాన్ని ఖండించింది. ఆ నిర్ణయాన్ని "అమానవీ యం" అని పేర్కొంది. పాక్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించ కపోతే, వారిపై చర్యలు తీసుకుంటామని తాలిబన్ ప్రభుత్వం హెచ్చరించింది. తాలిబాన్ పరిపాలన విదేశాంగ శాఖ ఉప మంత్రి షేర్ మొహమ్మద్ అబ్బాస్ స్టానిక్జాయ్ పాకిస్తాన్‌కు సంబంధించి ఒక ప్రకటనలో హెచ్చరిక జారీ చేశారు. వలసదారుల బహిష్కరణను పాకిస్తాన్ ప్రభుత్వం నిలిపివేయాలని ఆయన గట్టిగా కోరారు. పాకిస్థాన్‌తో దౌత్య మార్గాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించడా నికి ప్రయత్నిస్తున్నామని అబ్బాస్ స్టానిక్‌జాయ్ పునరుద్ఘాటించారు.

అయితే, దౌత్య మార్గాలను ఉపయోగించడం ఫలించకపోతే, అఫ్ఘన్ శరణార్థుల పట్ల పాకిస్తాన్ వ్యవహరిస్తున్న తీరుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆఫ్ఘన్ వలసదారులకు ఒక నెల గడువు ముగిసిందని, పాకిస్తాన్‌లోని పోలీసులు దేశవ్యాప్తంగా వలసదారులను అదుపులోకి తీసుకునే ప్రక్రియను ప్రారంభిం చారని ఖామా ప్రెస్ నివేదించింది. గత నెలలో, పాకిస్తాన్ 100,000 మందికి పైగా ఆఫ్ఘన్ వలసదారులను బహిష్కరించింది మరియు ఇటీవల, సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద, ప్రత్యేకించి టోర్ఖామ్ వద్ద ప్రజలు గుమిగూడారు, వేలాది మంది ఆఫ్ఘనిస్తాన్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారని ఖామా ప్రెస్ నివేదించింది. తాలిబాన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ ఆఫ్ఘన్ శరణార్థులకు ఇంకా ఎటువంటి సన్నాహాలు లేనందున వారిని బలవంతంగా బహిష్కరించవద్దని పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌లో గత 45 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాల కారణంగా ఆఫ్ఘన్‌లు వివిధ దేశాలకు వలస వెళ్లాల్సి వస్తోందని తాలిబాన్ ప్రతినిధి తెలిపారు. ఆఫ్ఘన్‌లు ఆతిథ్య దేశాలలో సమస్యలను లేదా అస్థిరతను సృష్టించలేదు. పొరుగు దేశాలు వారి పట్ల సక్రమంగా వ్యవహరించాలని ఆయన కోరారు. పత్రాలు లేని 86,000 మంది ఆఫ్ఘన్ జాతీయులు ఇప్పటివరకు వారి దేశానికి తిరిగి వచ్చారు.

## అబుధాబిలో కొత్త చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ



యూఏఈ: అబుధాబిలో పిల్లల సంరక్షకులకు అనుగుణంగా కొత్త చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీని ఏర్పటు చేసింది. కుటుంబాలు, సంరక్షకులకు మద్దతు ఇవ్వడానికి, పిల్లల పెంపకం వాతావరణాన్ని సృష్టించ డానికి వీలుగా కొత్త చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీని అబుధాబి క్రౌన్ ప్రిన్స్, అబుధాబి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్ షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ అధ్యక్షత వహించిన కౌన్సిల్ ఆమోదించింది. వివిధ సంస్థల సహకారంతో అబుధాబి ఎర్లీ చైల్డ్ హుడ్ అథారిటీ అభివృద్ధి చేసిన ఈ పాలసీ, పిల్లలను పెంచడానికి కుటుంబాలకు సానుకూల వాతావరణాన్ని అందించడంలో సహాయపడటం ద్వారా పిల్లలను రక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఆమోదించబడిన విధానం న్యాయబద్ధత, వివక్ష రహితం, దుర్వినియోగం లేదా నిర్లక్ష్యం కేసులకు వేగవంతంగా పరిష్కరించేందుకు దోహదం చేయనుంది. బాల్య పర్యావరణ వ్యవస్థకు అన్ని రకాల మద్దతు, సంరక్షణను అందించడం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ వివరించారు. పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక, సామాజిక ఇబ్బందులు, ప్రమాదాల గురించి కుటుంబాలు, తల్లిదండ్రులలో అవగాహన పెంచడానికి విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలను పెంచడానికి, వారి హక్కులను పరిరక్షించడానికి, వారి శ్రేయస్సును సంరక్షించడానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి బాల్యంలోనే వారిని నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అబుధాబి క్రౌన్ ప్రిన్స్ తెలిపారు.

# పిచ్చి జగన్

మానసిక పరిస్థితి ఆందోళనకరస్థాయికి చేరింది, ఉన్మాదిలా మారి చంద్రబాబు గారిపై రోజుకో

## తప్పుడు కేసు పెడుతున్నాడు.

గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని, కేంద్రానికి నివేదిక పంపాలి

**- నారా లోకేష్**

